Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్




సత్యమేవ జయతే దినపత్రిక పాఠకులకు, మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

సంపుటి : 01 సంచిక : 07 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 01-01-2025 పేజీలు : 12 వెల : 2/-

# హస్తినలో తూర్పు సంధ్యారాగం

- పూర్వాంచలీలపై కన్నేసిన కమలదళం
- అక్కడ ప్రతి నలుగురు ఓటర్లలో ఒకరు ఆ ప్రాంతం వారే.. అన్ని పార్టీలు కన్ను వారిపైనే
- రంగంలోకి 150 మందికి పైగా ఎంపీలు, ఎమ్మెల్యేలు





న్యూఢిల్లీ : దేశ రాజధానిలో, ప్రధాన పోటీ భారతీయ జనతా పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ ( భారత జాతీయ కాంగ్రెస్ లతో కూడిన భారత కూటమి మధ్య ఉంది. ఢిల్లీ ఓటర్లలో దాదాపు 40 శాతం ఉన్న పూర్వాంచలి ఓటర్లపైనే అన్ని ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూర్వాంచలీలు మెజారిటీగా ఉన్న ఢిల్లీలోని అన్ని ప్రాంతాలలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికలు వచ్చాయంటే సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు ముందుకొస్తాయి. ఏ వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉంటే వారిని ఆకట్టుకోవడం కోసం ఏం చేయాలా అని అన్ని పార్టీలూ ఆలోచిస్తుంటాయి. త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పుడు ఇలాంటి సమీకరణాలతో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి.

2

# అతి చేశారో.. వాచిపోద్ది

- న్యూఇయర్ వేళ జంట నగరాలలో ఆంక్షలు న్యూఇయర్ వేళ ఆంక్షలు
- జంటనగరాలలో నేటి రాత్రి నుంచి ఫ్లై ఓవర్లు మూసివేత..
- నగరంలో అడగడుగునా చెక్ పోస్ట్ లు
- తాగి డ్రైవ్ చేస్తే పదివేలతో వాత.. ఆరు నెలలు జైలు
- రోడ్డుపై మద్యం తాగినా.. కేక్ కట్‌లు చేసినా కటకటాలోకే..
- డిజెలు, అధిక శబ్దావచ్చేబాక్స్ లు వినియోగిస్తే సీజ్ హద్దు దాటవద్దంటూ పోలీసుల వార్నింగ్

2లో

## అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు... వైసిపిపై విరుచుకుపడ్డ చంద్రబాబు




- అయిదు కోట్ల ప్రజల కోసం కష్టపడుతున్నా..
- పరదాలు లేవు, ఆటంకాలు లేవు..
- నేరుగా ప్రజలతో మమేకం అవుతున్నా..
- అయిదు కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అన్న ఎపి సిఎం

2లో

## జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం



- సచివాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం
- రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశం
- ఇళ్ల నిర్మాణానికి సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేసే అంశంపై చర్చ

2లో

## భగీరథమ్మ చెరువు ఆక్రమణలపై హైడ్రా పంజా - కూల్చివేతలు షురూ

- నేటి ఉదయం నుంచే కూల్చివేతలు షురూ
- 54 ఏకరాల చెరువులో 12 ఎకరాలు కబ్జా
- కూల్చివేత అనంతరం నాలుగెకరాల స్థలం స్వాధీనం
- ఆక్రమణదారులందరికీ నోటీసులు
- గడువులోగా వెళ్లకపోతే కూల్చివేస్తామని వార్నింగ్



2



2

## దక్షిణ కొరియా అధ్యక్షుడికి బిగ్ షాక్.. అరెస్ట్ వారెంట్

- దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు అరెస్టు వారెంట్ జారీ చేసిన న్యాయస్థానం
- మూడు సార్లు విచారణకు గైర్హాజరు కావడంతో అధ్యక్షుడిపై కోర్టును ఆశ్రయించిన దర్యాప్తు అధికారులు
- విపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానానికి అనుకూలంగా 204, వ్యతిరేకంగా 85 ఓట్లు



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో బాగుండాలని నా మనసారా కోరుకుంటున్నాను.

మీ సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక
మేనేజింగ్ డైరెక్టర్ జె. భాస్కర్

## పేర్ని నానికి బిగుసుకున్న ఉచ్చు



2

సత్యమేవ జయతే బార్‌కోడ్

# హస్తినలో తుర్పు సంధ్యారాగం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు సమీపిస్తున్న వేళ ఈ పట్టణ రాష్ట్రంలో వర్గాలు, ప్రాంతాలవారిగా ఓటర్లను విభజించి ఆకట్టుకునే ప్రయత్నాలు సైతం ఊపందుకున్నాయి. ఇందులో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నవారు ఢిల్లీలో నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు. నగర జనాభాలో 40 లక్షల మంది.. అంటే 24 శాతం ఈ ప్రాంతానికి చెందినవారేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో నివసించే సమూహం ఎటు మొగ్గచూపితే అటు అధికారం కైవసమవుతుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అసలు పూర్వాంచల్ అంటే ఏంటి.. ఆ ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ఢిల్లీలో ఎందుకు నివాసం ఉంటున్నారు.. గత ఎన్నికల్లో వారంతా ఏ పార్టీ వైపు మొగ్గుచూపారు.. వంటి అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.హిందీలో 'పూర్వ్' అంటే తూర్పు అని అర్థం. పశ్చిమాన రాజస్థాన్, హర్యానా నుంచి తూర్పున బిహార్, జారండ్ వరకు హిందీ మాట్లాడే ప్రజలున్న భారతదేశంలో తూర్పు ప్రాంతాన్ని పూర్వాంచల్ అంటారు. ఇది ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాలు (గోరఖ్‌పూర్, వారణాసి)తో పాటు బిహార్, జారండ్ రాష్ట్రాల వరకు విస్తరించి ఉంది. ఇక్కడి ప్రజలు హిందీలో ఓ ప్రత్యేక యాస (భోజ్‌పురి) మాట్లాడతారు. భాష మాత్రమే కాదు, ఆహార, సంస్కృతుల్లోనూ మిగతా ప్రాంతాలతో పోల్చితే భిన్నత్వం కనిపిస్తుంది. రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్ అంతటా గోధుమ ప్రధాన ఆహారం కాగా, పూర్వాంచల్ వాసులు మాత్రం వరి అన్నాన్నే ఎక్కువగా ఇష్టపడతారు. మిగతా ప్రాంతాలతో సంబంధంలేని ప్రత్యేక పర్వదినాలు ఈ ప్రాంతంలో కనిపిస్తాయి. సామాజిక, ఆర్థిక స్థితిగతుల ప్రకారం చూస్తే మిగతా దేశం కంటే ఈ ప్రాంతవాసుల్లో ఎక్కువ మంది దారిద్ర్యరేఖకు దిగువన కనిపిస్తారు. అందుకే దేశవ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న ప్రాంతాలకు వలసపోతూ ఉపాధి వెతుక్కుంటూ ఉంటారు. భవన నిర్మాణ కార్మికుల నుంచి డ్రైవర్లు, స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులు వంటి కింది స్థాయి ఉద్యోగాల్లో వీరు ఎక్కువగా కనిపిస్తారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇలా ఉపాధి కోసం వచ్చి నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు నగర జనాభాలో 4వ వంతు ఆక్రమించారు. అంటే ప్రతి నలుగురిలో ఒకరు ఈ ప్రాంతానికి చెందినవారని అర్థం. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలుండగా, వాటిలో 17 నుంచి 20 అసెంబ్లీ స్థానాల్లో పూర్వాంచల్ ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంది. మరికొన్ని నియోజకవర్గాల్లో గణనీయంగా ఉంది. ఢిల్లీలో వరుసగా రెండు పర్యాయాలు ఆమ్ ఆద్మీ పార్టీ (%ఆూ్రా%) విజయం సాధించడం వెనుక పూర్వాంచల్ ఓటర్ల పాత్రే కీలకమని గ్రహించిన భారతీయ జనతా పార్టీ.. వారిని ఆకట్టుకోవడం కోసం వ్యూహాలు రచిస్తోంది. పేద, దిగువ మధ్యతరగతి జనాభా ఎక్కువగా ఉన్న పూర్వాంచల్ ఓటర్లు.. కేజ్రీవాల్ ప్రకటించే ఉచిత విద్యుత్తు, మెరుగైన ప్రభుత్వ పాఠశాలలు, మహల్లా క్లినిక్‌ల ద్వారా గల్లీల్లో లభించే వైద్యం వంటి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఆ పార్టీకి కొమ్ముకాస్తూ వచ్చారు.

తమకు బలమైన ఓటుబ్యాంకుగా మారిన పూర్వాంచల్ ఓటర్లను జాబితా నుంచి తొలగించేలా బీజేపీ కుట్ర చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్న కమలనాథులు.. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకోవడం కోసం ఆ ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రచారపర్వంలో రంగంలోకి దించుతున్నారు.ఈ క్రమంలో భోజ్‌పురి గాయకుడు, బీజేపీ ఎంపీ మనోజ్ తివారీతో పాటు బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఎన్నికల ప్రచారపర్వంలో ముందు వరుసలో నిలబెట్టింది. బిజెపి తన ఎన్‌డిఎ మిత్రపక్షాలు జెడియు మరియు ఎల్‌జెపికి కొన్ని సీట్లు ఇవ్వాలని కూడా ప్లాన్ చేసింది, తద్వారా బిహార్‌తో సంబంధం ఉన్న ఈ మిత్రపక్షాల కారణంగా పూర్వాంచలి ఓటర్లు బిజెపిలో చేరారు. బిజెపి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బీహార్ ఉప ముఖ్యమంత్రులను మాత్రమే కాకుండా, అరవింద్ కేజ్రీవాల్‌ను ఎదుర్కోవడానికి బీహార్ మరియు తూర్పు యుపి నుండి చాలా మంది సీనియర్ ఎంపీలు మరియు నాయకులను కూడా రంగంలోకి దింపుతోంది.ఇదొక్కటే కాదు, బీజేపీ తమ పూర్వాంచల్ మోర్చాతో సహ అన్ని మోర్చాలకు పూర్వాంచల్ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రచార కార్యక్రమాలను అప్పగించింది. గతంలో నిర్వహించిన "చాయ్ పే చర్చ" (టీ తాగుతూ చర్చించడం) మాదిరిగా "లిట్టీ-చోఖా పే చర్చ" జరుపాలని సూచించింది. లిట్టి-చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో పేరెన్నికగల వంటకం. హైదరాబాద్ బిర్యానీ, ఆగ్రా పేటా, దక్షిణదిన ఇడ్లీ తరహాలో లిట్టి చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఇది ఎక్కడైనా కనిపించింది అంటే అక్కడ పూర్వాంచల్ వాసులు ఉన్నారని అర్థం. లిట్టీ-చోఖా మీద చర్చించడం ద్వారా ఆ ప్రాంత ఓటర్లను ఆకట్టుకోవచ్చన్నది కమలనాథుల వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో పాటు ఇదే మాదిరిగా ఓ డజను పథకాలను బీజేపీ అమలు చేయబోతోంది. ఈ కార్యక్రమాల్లో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన జాతీయ, ప్రాంతీయ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

విజయానికి దారితీసే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదన్నది బీజేపీ విధానం. అందులో భాగంగా పూర్వాంచల్ ఓటర్లకు దగ్గరయ్యేందుకు "పూర్వాంచల్ స్వాభిమాన్ సమ్మేళనం", పూర్వాంచల్ సాంస్కృతిక కమిటీ సంప్రదింపు ప్రచారం, "పూర్వాంచల్ సమాజ్ సంవాదం" వంటి కార్యక్రమాలలో 150 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు 25,000 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ఈ కార్యక్రమాల కంటే ఈ సమాజానికి రాజకీయ భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా మాత్రమే బీజేపీ లాభపడుతుందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.

అందుకే ఒక్కో బూత్‌లో కనీసం ఐదుగురు పూర్వాంచలి బీజేపీ నేతలు, కార్యకరతలను పార్టీ సిద్ధం చేస్తుంది. అలాగే 1,200 సభలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. పూర్వాంచల్ ప్రాంతంలో పట్టున్న మిత్రపక్ష రాజకీయ పార్టీలు జనతాదళ్ (యునైటెడ్), లోక్‌జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్) వంటి పార్టీలకు ఢిల్లీ అసెంబ్లీలో సీట్లు కేటాయించి పోటీ చేయించే ఆలోచనలో కూడా కమలనాథులు ఉన్నట్టు సమాచారం. ఇలా బహుముఖ వ్యూహంతో పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకుని ఈ సారి ఎలాగైనా సరే ఢిల్లీ గద్దెపై కమలం జెండా ఎగరేయాలన్న కృతనిశ్చయంతో కాషాయ పార్టీ ఉంది.

# అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు...

# వైసిపిపై విరుచుకుపడ్డ చంద్రబాబు

**నరసరావుపేట :** కూటమి గెలిస్తే ఏమీ చేయలేరంటూ కొంతమంది అబద్ధపు ప్రచారాలు సాగించారని, ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంటే వారు ఓర్వలేకపోతున్నట్లు సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలు టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ప్రజాస్వామ్యంలో ప్రజలు ఏమైనా చేయగలరని నిరూపించారన్నారు. తాను కష్టపడేది కేవలం ఐదు కోట్ల ప్రజల కోసమే నన్న చంద్రబాబు, సీఎం హెూదాలో తాను సాదాసీదాగా వచ్చానన్నారు.పల్నాడు జిల్లా యల్లమంద లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. తాను పర్యటనలకు వచ్చినా, పరదాలు కట్టలేదన్నారు. కాఫీ పెట్టడం పెద్ద కష్టం కాదని ఆడవాళ్లు ఉద్యోగం చేసి వస్తే భర్త కాఫీ పెడితే ఇద్దరూ తాగొచ్చు కదా అంటూ చంద్రబాబు అనగానే, సభలో నవ్వులు విరబూశాయి.

గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. కనీసం నవ్వలేని పరిస్థితి లో ప్రజలున్నారన్నారు.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని, మీ ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన తాము పింఛను పెంచి ఇప్పుడు ఇంటింటికీ వచ్చి అందిస్తున్నామని చెప్పారు.. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్ లో పింఛన్ అందజేస్తే అధికారులకు మెమో ఇస్తామని హెచ్చరించారు.%పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నామని అంటూ . ఐదు కోట్ల మంది ప్రజల కోసమే తాను కష్టపడుతున్నానని ఉద్వేగంతో చెప్పారు.. తానకు అయిదు కోట్ల మంది ఎంపి ప్రజలే హైకమాండ్ అని అన్నారు.. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో తానొక ప్రాణ స్నేహితుడిగా ఉండి వాళ్లను కాపాడుకుంటానని చెప్పారు. తాను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే తన ఆలోచన అని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారన్నారు. ప్రతిఒక్క కార్యకర్తకు తాము న్యాయం చేస్తామని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.అనంతరం చంద్రబాబు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు బయలుదేరి వెళ్లారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (డిసెంబరు 31) పల్నాడు జిల్లా యల్లమందలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి స్వయంగా పింఛన్ లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తలుచుకుంటే ఏదైనా సాధ్యం చేస్తారని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ అని పేర్కొన్నారు. తన జీవితంలో ఎన్నడూ చూడనంత విధ్వంసం గత ఐదేళ్లలో చూశానని వెల్లడించారు. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి నిర్వీర్యం చేశారని, కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో కంపెనీలన్నీ రాష్ట్రం నుంచి పారిపోయాయని, తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ ఒక్కో కంపెనీ రాష్ట్రంలోకి అడుగుపెడుతున్నాయని వివరించారు. విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు.

సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని వేధింపులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఆడబిడ్డలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడితే తాటతీస్తానని చంద్రబాబు హెచ్చరించారు. మంచివాళ్లకు మంచిగా ఉంటా... దారి తప్పితే ఊరుకునేది లేదని అన్నారు. ఇక, నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని, జలహారతి పథకానికి శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారుచేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు.

డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి శ్రీకారం చుట్టబోతున్నామని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎటువంటి కష్టాలు రాకుండా అండగా నిలుస్తామని వివరించారు. తాము అధికారంలోకి రాగానే చెత్తపై పన్ను ఎత్తివేశామని తెలిపారు. గుంతలు లేని రహదారులు ఉన్న రాష్ట్రంగా మార్చే బాధ్యత తమది అని పేర్కొన్నారు. "మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే జీవో నెం.217ని రద్దు చేశాం. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఇప్పటిదాకా 198 అన్న క్యాంటీన్లు నెలకొల్పాం... అవసరమైతే ఇంకా ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు చేశాం

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఆరోపణలు ఏమిటంటూ హైకోర్టు... ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. బీఆర్ఎస్ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా డబ్బు చెల్లింపులు జరిగాయని కోర్టుకు ఏసీబీ న్యాయవాది తెలిపారు. అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర సెక్షన్లు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకే కేటీఆర్‌పై కేసు నమోదు చేశామన్నారు.

ఫార్ములా ఈ-ఆపరేషన్స్ సంస్థను ఎఫ్ఐఆర్‌లో చేర్చారా? అని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. ఎవరెవరి మధ్య ఒప్పందం జరిగిందని అడిగింది.ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో పౌండ్ల రూపంలో రూ.46 కోట్ల చెల్లింపులు జరిగినా ఆర్బీఐ నిబంధనలు పాటించలేదని ఏసీబీ ఆరోపించింది. హెచ్ఎండీఏ నుంచి రూ.10 కోట్లకు మించి చెల్లిస్తే ఆర్థిక శాఖ నుంచి అనుమతి ఉండాలని పేర్కొంది. కానీ ఎవరి అనుమతు లేకుండానే రూ.54 కోట్లు చెల్లించారని ఏసీబీ పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉండగానే రేసు నిర్వహణకు ఒప్పందం చేసుకున్నారని కౌంటర్‌లో ఆరోపించింది. డబ్బు చెల్లింపులో సెక్రటేరియేట్ బిజినెస్ రూల్స్ పాటించలేదని పేర్కొంది. డబ్బు చెల్లింపు నోట్ ఫైల్‌లో మంత్రి హెూదాలో కేటీఆర్ సంతకం చేసినట్లు తెలిపారు.

కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు ఎఫ్ఐఆర్‌కు వర్తించవని హైకోర్టుకు తెలిపారు. ఫార్ములా ఈ-కార్ రేస్ నిర్వహణ ఒప్పందంలో అధికారి సంతకం చేసినట్లు చెప్పారు. ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సంతకం చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఆ శాఖకు మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదని కోర్టుకు తెలిపారు. అవినీతి జరిగినట్లుగా కూడా ఆధారాలు చూపించలేదని వెల్లడించారు. వాదనల సందర్భంగా పలు తీర్పులను సిద్ధార్థ దవే చదివి వినిపించారు. కేటీఆర్‌పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలని కోరారు. కాగా, భోజనం విరామం తర్వాత ఏజీ వాదనలు వినిపించనున్నారు.ఫార్ములా ఈ కారు రేస్ కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి.. ఈ కేసును విచారించిన జస్టిస్ లక్ష్మణ్ తన తీర్పును రిజర్వ్ చేశారు.. అలాగే తీర్పు వచ్చేంతవరకు కెటిఆర్ ను అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశించారు.. ఇక నేడు జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ ముందు కేటీఆర్ తరుపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ దవే తన వాదనలు వినిపించారు. ఎఫ్ఐఆర్‌లో ఉన్న 409 సెక్షన్‌పై తొలుత వాదనలు జరిగాయి. ఈ కేసులో కేటీఆర్ కు సెక్షన్ 409 ఏమాత్రం వర్తించదని పేర్కొన్నారు. ఫార్ములా ఈ-కారు రేసింగ్ వ్యవహారంలో ఎలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని అన్నారు. సొంత ప్రయోజనాలకు కూడా ఆ డబ్బులను కేటీఆర్ వాడుకోలేదని తెలిపారు.. మొత్తం వ్యవహారంలో తన క్లయింట్‌కి ఒక్క రూపాయి రాలేదని కోర్టుకు తెలిపారు.

ఒకవేళ కేటీఆర్‌కు 409 అప్లై చేస్తే దేశంలో గందరగోళం నెలకొనే ఛాన్స్ ఉందని వాదించారు. దేశంలో ఇకపై ఏ మంత్రి కూడా ఫైల్ మీద సంతకాలు చేయబోరని పేర్కొన్నారు. అందుకు సంబంధించి బాంబే హై కోర్టు నుంచి ఇప్పటి వరకు అన్నీ కేసుల ఉదాహరణలు తాను కోర్టుకు అందజేయగలని అన్నారు.

పర్మిషన్ తీసుకోలేదనే విషయానికి సెక్షన్ 405 వర్తించదని ధర్మాసనానికి తెలిపారు. కేటీఆర్ ఓ మంత్రిగా నిర్ణయం తీసుకున్నారని, బ్యాంకింగ్ చానల్స్ ద్వారానే నిధులు ఆర్గనైజింగ్ టీంకు నిధులు ట్రాన్స్‌ఫర్ అయ్యాయని అన్నారు. ఏసీబీ అధికారులు చెబుతోన్న రూ.8 కోట్లు కూడా కేటీఆర్ ఖాతాలోకి వెళ్లవని ఆ డబ్బు కూడా నిర్వాహకులకే వెళ్తుందని సిద్ధార్థ్ దవే తన వాదనలు వినిపించారు. సిద్ధార్థ్ దవే వాదనలు విన్న కోర్టు బిఎన్ఎస్ వచ్చాక ఐపిఎస్ కింద ఎందుకు కేసు పెట్టారని ప్రశ్నించింది. అందుకు ఆయన 14 నెలల క్రితం నేరం జరిగినందునే ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదైనట్లుగా కోర్టుకు తెలిపారు. డబ్బు చేరిన వ్యక్తిని నిందితుడిగా చేర్చలేదని.. ఆ విదేశీ సంస్థ పేరు ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది.

దీంతో ఎఫ్ ఈ వో వివరాలను కేటీఆర్ తరఫు లాయర్ కోర్టుకు తెలిపారు. విచారణ కొనసాగే క్రమంలో కేటీఆర్‌ను నిందితుడిగా చేర్చొచ్చు కదా అని హైకోర్టు తెలుపగా 13(1)) సెక్షన్ తన క్లయింట్‌కు వర్తించదని సిద్ధర్థ్ దవే అన్నారు. ఇక ఎఫ్ఈఓతో అగ్రిమెంట్‌పై సంతకం చేసింది అధికారి అరవింద్ కుమార్, కేటీఆర్ కాదన్నారు. ఎఫ్ఈఓ ను ఏసీబీ అధికారులు నిందితుడిగా ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు.

ఈ కేసులో నిందితుడిగా కేటీఆర్ చేర్చినప్పుడు ఎఫ్ఈవో మాటేంటని ప్రశ్నించారు దవే. ఫార్ములా ఈ కారు రేస్ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) చేసిందని, వాళ్ళను ఎందుకు ఎఫ్ ఐ ఆర్ లో చేర్చలేదన్నారు. ఈ క్రమంలో న్యాయమూర్తి జోక్యం చేసుకున్నారు. విచారణ కొనసాగుతున్న క్రమంలో ఎఫ్ఈఓ ను నిందితుడిగా చేర్చవచ్చు కదా అని అన్నారు. ఈ - రేస్‌ను కొనసాగించాలన్న ఉద్దేశంతో నిధుల చెల్లింపులు జరిగాయి తప్ప అవినీతి లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పులను చదివి వినిపించారు న్యాయవాది దవే. కేటీఆర్ తరపున న్యాయవాది దవే వాదనలు ముగిశాయి. లంచ్ బ్రేక్ తర్వాత ఏసీబీ, ప్రభుత్వం తరపున ఎజి సుదర్శన్ రెడ్డి తన వాదనలు వినిపించారు.. గవర్నర్ అనుమతితోనే కేసు నమోదు చేశామని కోర్టు దృష్టికి తెచ్చారు.

ఈ సందర్భంగా కేసు దర్యాప్తు ఎంత వరకు వచ్చిందన్న న్యాయమూర్తి ప్రశ్నకు ఫిర్యాదుదారుడి స్టేట్మెంట్ ను రికార్డ్ చేశామని చెప్పారు. కాగా, ఈ కేసులో నిందితులిగా ఉన్న అరవింద్ కుమార్, రెడ్డిలను ఇప్పటి వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.. కేసు ఇంకా విచారణ దశలో ఉందని ఎజి వెల్లడించారు.. అనంతరం హెచ్ఎండిఏ తరుపున న్యాయవాది తన వాదనలు వినిపించారు.. కెటిఆర్ తీసుకున్న నిర్ణయంతో రూ.8 కోట్లు నష్టం వచ్చిందన్నారు.. ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే నిధులను విడుదల చేశారంటూ న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. ఈ వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును తర్వాత వెలువరిస్తామని ప్రకటించారు.

## అతి చేశారో.. వాచిపోద్ది

**హైదరాబాద్ :** నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.. ఈ వేడుకలలో డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజల శాంతి, భద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. రోడ్లపై మద్యం సేవించడం, వేడుకలు నిర్వహించడం చేస్తే నేరుగా కటకటాల వెనక్కి పంపుతామమని పోలీస్ బాస్ స్పష్టం చేశారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో నిర్వహించుకోవాలని కోరారు. హైదరాబాద్ నగరంలో రాత్రి 11 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ సమయంలో నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో ట్రాఫిక్ పునరుద్ధరణ చర్యలు అమలు చేయనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఆంక్షలలో, మూడు కమిషనరేట్ల పరిధిలోని అన్ని ఫ్లైఓవర్లు మూసివేయడం, బేగంపేట్ టోలీచౌకి ఫ్లైఓవర్ సహా ఇతర ఫ్లైఓవర్లను కూడా మూసివేయడంచేయనున్నారు. అయితే, పీవీ ఎక్స్‌ప్రెస్ వే పై ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలకు మాత్రమే అనుమతి ఇవ్వబడుతుంది. అలాగే, ఔటర్ రింగ్ రోడ్డుపై హెవీ వెహికిల్స్ మాత్రమే రాగలిగే అవకాశం ఉంటుంది.

**280 చెక్ పోస్టులు..**

పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా 280 కి పైగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చెక్ పోస్టులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా, 120 కి పైగా డ్రగ్ డిటెక్షన్ కిట్‌లను కూడా ఉపయోగించడానికి సిద్ధం చేశారు. తెలంగాణా నార్కోటిక్ బ్యూరో, తెలంగాణా పోలీసులు, ఇంకా ఎక్సైజ్ అధికారుల సంయుక్త దాడులు కూడా జరుగనున్నాయి. ఈ దాడుల కోసం 40 టీమ్‌లను సిద్ధం చేసినట్లు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ప్రకటించింది.

**డంకెన్ డ్రైవ్ లో చిక్కితే అంతే సంగతులు..** ఇక డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులకు పదివేలు రూపాయల వరకు జరిమానా విధించనున్నారు . ఇంకా మితిమీరితే ఆరు నెలల జైలు శిక్ష కూడా విధించనున్నారు..మరోవైపు రాత్రి ఒంటిగంట వరకు ఈవెంట్లకు అనుమతి ఇచ్చారు. అయితే ఎవరైనా ఒంటిగంట తర్వాత ఈవెంట్లను కొనసాగించినట్లయితే, నిర్వాహకులపై కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ చర్యలు నగరంలో పర్యాటకులు, ట్రాఫిక్ భద్రత కోసం తీసుకుంటున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.

## జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం

**హైదరాబాద్:** వచ్చే జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆ రోజున సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది.సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కేబినెట్ సమావేశంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలనే ప్రతిపాదనపై కేబినెట్ చర్చించే అవకాశముంది. అలాగే విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికపై చర్చించనున్నారు. యాదగిరిగుట్ట దేవాలయానికి టీటీడీ తరహా బోర్డును ఏర్పాటు చేసే దిశగా కేబినెట్ ఓ నిర్ణయం తీసుకునే అవకాశముంది.

## భగీరథమ్మ చెరువు ఆక్రమణలపై హైడ్రా పంజా - కూల్చివేతలు షురూ

**హైదరాబాద్ :** ఖాజాగూడ భగీరథమ్మ చెరువులో ఆక్రమణలపై హైడ్రా పంజా పడింది.. నేడు ఈ ప్రాంతంలో కూల్చివేతలు చేపట్టింది. చెరువు బఫర్ జోన్‌లోని నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. బఫర్ జోన్‌లోని 4 ఎకరాల ఖాళీ స్థలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్‌ను హైడ్రా కూల్చివేసింది. ఇక్కడ ఇది ప్రభుత్వ స్థలం అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇక ఇక్కడ ప్రభుత్వ స్థలంలో ఉన్న ఉన్న వైన్స్‌ను తక్షణమే ఖాళీ చేయాలంటూ హైడ్రా అధికారులు ఆదేశించారు. కూల్చివేతల సందర్భంగా అధికారులకు భారీ బందోబస్తు చేపట్టారు.

**ముందుగా తనికీ చేసిన హైడ్రా చీఫ్ ..**

ఇటీవల భగీరథమ్మ చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. భగీరథమ్మ చెరువు నానక్‌రామ్ గూడా సర్వే నంబర్ 150, 151.. రాజేంద్రనగర్ మండలం పుప్పాలగూడ సర్వే నంబర్ 450, 451లో దాదాపుగా 54 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ రెండు మండలాల పరిధిలోని నానక్‌రామ్ గూడ, ఖాజాగూడ, పుప్పాలగూడ గ్రామాల్లో చెరువు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ విస్తరించింది. 2013లో ఇరిగేషన్ అధికారులు నిర్ణయించిన హద్దుల ప్రకారం.. ఈ చెరువు మొత్తం 54 ఎకరాల్లో ఉంది. 2013లో 48 ఎకరాల మేర నీరు ఉందని ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్ అధికారులు మ్యాప్ తయారు చేశారు. గత కొంత కాలంగా కబ్జాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. చెరువును ఎండబెట్టి మరీ స్థలాన్ని కబ్జా చేశారని గుర్తించారు.. మొత్తం 12 ఏకరాలు ఈ చెరువు ఆక్రమణకు గురైందని హైడ్రా నిర్ధారించింది.. దీంతో తక్షణం ఆక్రమణలు తొలగించాలని హైడ్రా చీఫ్ అధికారులను ఆదేశించారు. ఇక్కడ నిర్మాణదారులకు ఇప్పటికే నోటీస్ లు జారీ చేసిన అధికారులు ముందుగా చెరువు చుట్టు ఆక్రమిత స్థలంలో వేసిన ఫెన్సింగ్ ను తొలగించారు.. అలాగే కొన్ని నిర్మాణాలను కూల్చివేశారు.. మిగిలిన వారికి సమయం ఇచ్చారు.. ఆ లోగా ఆక్రమణలు తొలగించకుంటే కూల్చివేస్తామని వారికి స్పష్టం చేశారు.

## దక్షిణ కొరియా అధ్యక్షుడికి బిగ్ షాక్.. అరెస్ట్ వారెంట్

దేశ దర్యాప్తు సంస్థ అధికారులు దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కు బిగ్ షాక్ ఇచ్చారు. ఓ పక్క ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే యూన్ సుక్ యోల్ అభిశంసన ఎదుర్కొంటుండగా, మరో పక్క యూన్‌ను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు కోర్టును ఆశ్రయించారు. తాజాగా న్యాయస్థానం అందుకు అంగీకరించినట్లు దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. సియోల్ వెస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు దర్యాప్తు సంస్థలోని ఉన్నత స్థాయి అధికారులు తెలిపారు. త్వరలోనే అయనను అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే దీనిపై స్పందించేందుకు న్యాయస్థానం నిరాకరించింది.

యూన్ సుక్ యోల్ మార్షల్ లా ప్రకటించడంపైనా దర్యాప్తు జరుగుతోంది. న్యాయవాదులతో పాటు పోలీస్, రక్షణ మంత్రిత్వశాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన జాయింట్ టీమ్ అధ్యక్షుడిని విచారిస్తోంది. ఈ క్రమంలో మూడు సార్లు విచారణకు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు గైర్హాజరు కావడంతో అరెస్టు వారెంట్ కోరుతూ దర్యాప్తు అధికారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మార్షల్ లా ఉత్తర్వులు జారీ చేసి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టినందుకు అధ్యక్షుడికి వ్యతిరేకంగా విపక్షాలు పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా, అనుకూలంగా 204 మంది ఓటు వేయగా, 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. దీంతో ఆయన తన అధ్యక్ష బాధ్యతలను, విధులను ప్రధాన మంత్రి హన్ డక్ సూకి అప్పగించాల్సి ఉంటుంది. తీర్మానాన్ని పార్లమెంట్ రాజ్యాంగ న్యాయస్థానానికి పంపుతుంది. అయితే యూన్‌ను తప్పించాలా ? కొనసాగించాలా ? అన్న అంశాన్ని రాజ్యాంగ న్యాయస్థానం 180 రోజుల్లో తేల్చనుంది. కాగా, యూన్ సైతం అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్లు ఆయన సీనియర్ సలహాదారులు, కార్యదర్శులు పేర్కొంటున్నారు.

## పేర్ని నానికి బిగుసుకున్న ఉచ్చు

**మచిలీపట్నం :** గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై నేడు పోలీసు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పేర్ని నానిని ఏ6గా మచిలీపట్నం తాలూకా పీఎస్ పోలీసులు చేర్చారు. ఆయనను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేర్ని నాని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో ఆయన లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. పేర్ని నాని పిటిషన్ ను విచారించేందుకు హైకోర్టు అంగీకరించింది. మరోవైపు, ఈ కేసులో ఏ1గా ఉన్న పేర్ని నాని భార్య జయసుధకు ఇప్పటికే ముందస్తు బెయిల్ మంజూరయింది. ఈ కేసులో నిందితులుగా గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ. అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ మంగరాజు అరెస్ట్ చేసిన పోలీసులు వారిని . న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వారికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో వారిని మచిలీపట్నం సబ్ జైల్ కు తరలించారు.

సత్యమేవ జయతే



ఎడిటోరియల్

# తిండి తిప్పలు



దేశంలో ఆహార పదార్థాల ధరలు తారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం.

ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై నాలుక మడత పెడుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేకపోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది.

అధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్యోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా-ఉదారవాద విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ ఖర్చు పెరిగితే ప్రజల ఉపాధి, ఆదాయాలు, సంక్షేమం మెరుగవుతాయి. ఆ ప్రభావం ద్రవ్యోల్బణాన్ని, ఆహార ద్రవ్యోల్బణం తగ్గించవచ్చునేమో కానీ నయా-ఉదారవాద విధానాలను విడనాడటం కాదు, వాటిని మరింత వేగంగా అమలు చేయసిద్ధమైంది కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు ధరల పెరుగుదలను, ఆ విధానాలను వ్యతిరేకించడమే మార్గం.

# వేగంగా మారుతున్న వైరస్‌లు


జీవాలకు, నిర్జీవాలకు సంధానకర్తలుగా వున్న వైరస్‌లు ఇంకా అత్యంత శక్తివంతమైనవిగా ఎలా మనగలుగుతున్నాయి? పంట మొక్కలను తెగుళ్ల రూపంలో, మనుషులను రోగాల రూపంలో ఈ వైరస్‌లు దాడి చేస్తూ ఎలా బెదిరించగలుగుతున్నాయి? కరోనా, క్యాన్సర్ కారకాల్లాంటివి మానవులకూ, మిర్చి పైరునాశించే బొబ్బర వైరస్ తెగుళ్లు, అపరాల పంటలను ఆశించే ఆకు ముడత, ఆకు మచ్చ (పండాకు) తెగుళ్ల లాంటివి మొక్కలకూ అంతు చిక్కని బెడదగా ఎలా పరిణమించగలిగాయి? మందుల కంపెనీలు, "సర్వ జ్ఞాన" సైంటిస్టులు వాటి అదుపునకు ఘాటు రసాయనాలు కనిపెట్టీ కనిపెట్టక ముందే ఈ వైరస్‌లు ఇన్ని భిన్న రూపాలను ఎలా సంతరించుకోగలుగుతున్నాయి?

కరోనా వచ్చిన సంవత్సరానంతర కాలంలో రైతులు, రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికుల వంటి శ్రమజీవులు తప్ప మిగిలిన ప్రజలందరూ మాస్క్‌లు, శానిటైజర్లు వాడారు. అవి వైరస్‌ను అరికడతాయని ప్రచారం జరిగింది. అదే విధంగా పంట వైరస్ తెగుళ్ల అదుపు కోసం కూడా కొత్త కొత్త కృత్రిమ రసాయనాలను వాడి పంటలను రక్షించుకోండి అంటూ నిపుణులు సూచిస్తూనే ఉన్నారు. రైతులు కోట్లు కుమ్మరించి వాటిని వాడుతూనే ఉన్నారు. అయినా జరిగే నష్టం పెరగడమే తప్ప తరగడం లేదు.

కరోనా వైరస్ వ్యాధి నిరోధక శక్తి కలిగిన వారికి, తెగుళ్ల వైరస్‌లు వాటిని తట్టుకోగలిగిన పంట రకాలకు రావడం లేదని తెలుస్తూనే వుంది. అలానే మంచి పోషకాలున్న ఆహారం పొందగలిగిన మనుషులకూ, సమగ్ర పోషణ రక్షణలో పెరుగుతున్న పంటలకూ ఈ వైరస్‌ల దాడి తక్కువని కూడా తేలింది. అయినా ప్రభుత్వం, దాని నీడలో బతికే మందుల కంపెనీలు మాత్రం ప్రజల్ని గందరగోళంలోకి నెడుతూనే వున్నాయి. మధ్యలో ఆనందయ్యలు, రాందేవ్ బాబాలు రంగంలోకి దిగి మరింత గజిబిజి సృష్టిస్తూనే వున్నారు. నిజానికి టీకా (వ్యాక్సిన్) మూల లక్షణం వ్యాధి నిరోధక శక్తిని పెంచడం. అంటే వైరస్‌ను ఎదుర్కోగలిగిన శక్తిని జీవుల్లో కలిగించడం. అయితే అమెరికా వంటి ధనిక దేశాలూ, మన లాంటి వర్ధమాన దేశాలు కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న ఏ లక్ష్యాన్ని పట్టించుకోవడం లేదు. లాభాల పోటీల్లో కంపెనీలు ప్రాథమిక ఆరోగ్య నియమాల్ని గాలికి వదిలేశాయి. అలానే వైరస్ తెగుళ్ళను రసాయనాలు అరికట్టలేవని తెలిసి కూడా పదేపదే అదే దిశలో ప్రచారం నడుస్తున్నది. దీనికి ముఖ్య కారణం సామాన్యులకు, రైతులకు కార్యకారక సంబంధాల పరంగా వైరస్ జబ్బుల అదుపు గురించి తెలియకపోవడమే.

**బలహీన జీవులూ బతకగలవు...**

జీవ పరిణామం నేపథ్యంలో వివిధ జీవులు




(తమకు అవసరమైన ప్రత్యేక లక్షణాలను సంతరించుకున్న ప్రాణులుగా) ఉద్భవించి భిన్న స్థితి లక్షణాల్ని సంతరించుకున్న జీవులుగా మారినా మొదటి మూల దశ జీవులు యథాతథంగానే కొనసాగ గలవు. దానికి ముఖ్య కారణం ప్రతి జీవికి దిగ్విజయంగా జీవనం కొనసాగించగలిగిన ప్రత్యేక జీవ ప్రక్రియల నిలయం /కాలం పద్ధతి ఒకటి ఏర్పాటై వుండడం. ఈ ప్రత్యేక నిలయం/ ఆవాసం యొక్క పరమార్థం మనకు ఒక జీవి మరో జీవితో పోటీ పడే ప్రక్రియలో అర్థమవుతుంది. ఒకే తిండి, ఒకే కాలం, ఒకే జీవన విధానంగల జీవులు సమాంతరంగా మనలేవు. కొన్ని తొలగిపోతాయి. అనగా జీవుల మనుగడకు మూలమైన ఆహారం, ఆవాసం, పునరుత్పత్తి ప్రక్రియలకు స్థానిక కొరత ఏర్పడుతుంది. ఈ స్థితిలో కొన్ని జీవులు పోటీకి నిలవలేనివి అనివార్యంగా అంతరించిపోతాయి. పరిణామ క్రమంలో అనేక జీవులు అంతరించడాన్ని వివిధ దశల్లో మనం గమనించాం. అయితే జీవులు పోటీకి తట్టుకునే క్రమంలో తమ ఆహార, ఆవాస, పునరుత్పత్తి ప్రక్రియల్ని మార్చుకోగలవు. దీన్ని పురుగుల్లో కూడా మనం చూడవచ్చు. ఈ ప్రక్రియ వల్ల కొన్ని బలహీనమైన జీవులు కూడా పోటీలో తట్టుకునే స్థితిని సంతరించుకుంటాయి.

జన్యుపరమైన వైవిధ్యత, బాహ్య శరీర నిర్మాణాలపై పరిసరాల ప్రభావం ఎక్కువ. డిఆక్సీ (రైబోజ్) న్యూక్లికామ్లాల కలయిక (ఆర్ఎన్ఏ) ద్వారా నిర్మించబడుతున్న మూల జన్యువులు తమ నిరంతర కలయిక ద్వారా, మార్పుల ద్వారా జీవి రూపాలను ప్రభావితం చేస్తుంటాయి. వీటిని ప్రాథమికమైనవనో, బలహీనమైనవనో భావించడం అశాస్త్రీయం. ముఖ్యంగా పరాన్న జీవులైన వైరస్‌లు, బ్యాక్టీరియా జీవులు నిర్మాణ రీత్యా జన్యుపర సౌలభ్యతకు ప్రతీకలు. కానీ ఉన్నత జీవులుగా మనం పేర్కొనే మనుషుల శరీరం నిర్మాణం జన్యు పరంగా ఉత్పరివర్తన (మ్యుటేషన్) చెందడానికి అంత అనుకూలం కాదు. పైగా మానవుల 90 శాతం జన్యువులు ఒకే తరహా ప్రక్రియకు మూలాలు. ఇప్పుడు మనం మనుషుల మధ్య చూస్తున్న వైవిధ్యతలన్నీ పరిసరాల ప్రభావంతో మాత్రమే కొనసాగుతున్నవని గుర్తించాలి.

**వైరస్‌లే వేగంగా మారగలవు!**

మరో ముఖ్యమైన అంశం ఏమంటే జీవ పరిణామం ఒకే దిశలో జరుగుతూ వుండదు. పునరుత్పత్తి, జన్యు వైవిధ్యత, మూల వనరుల లభ్యత వంటి అనుకూలతలు గల్గిన జీవుల నుండే ఉన్నత స్థాయి జీవులు రూపొందే అవకాశం ఉంటుందనేది సరైన అభిప్రాయం కాదు. దీన్ని శాస్త్రవేత్తలు నిరూపించారు. వివిధ సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో జరిగిన జన్యు కలయికలను బట్టి భిన్నమైన దశలో జీవ పరిణామం జరిగిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.

సూక్ష్మ క్రిములుగా పిలవబడే వైరస్, బూజు, ఫంగస్, మైకో ప్లాస్మా, బ్యాక్టీరియాల్ని తరచుగా ప్రాథమిక జీవులుగా పేర్కొనడం జరుగుతున్నది. వాటి జన్యుపరమైన నిర్మాణం సంక్లిష్టంగా లేకపోవచ్చు గానీ అవే విజయవంతంగా మనుషుల మీదా, జీవుల మీదా, వృక్షాల మీదా దాడి చేయగలుగుతున్నాయి. వాటి మీద బతకగల్గుతున్నాయి. వేగంగా రూపాంతరం చెందగలుగు తున్నాయి. మన కొలమానాల ప్రకారం ప్రాథమిక జీవులైన వాటికి ఉన్నత జీవులు లొంగిపోతున్నాయి. దీనికి కారణం ఏమంటే జన్యుపరమైన సంక్లిష్టతలు తక్కువగా ఉన్న సూక్ష్మజీవులు మనుగడకు అవసరమైన జన్యు నిర్మాణాన్ని వేగంగా సమకూర్చుకోగలవు. దాన్నే జన్యుపరంగా మ్యుటేషన్ అంటారు. దీన్ని "తన మనుగడకు తగిన స్థాయిని పెంచుకోవడం, మార్పులు చేసుకోగల్గడం" అనుకోవచ్చు. ఇలా వైవిధ్య రూపాలు (వేరియంట్లు) అనివార్యంగా అవతరిస్తాయి.

**మారాల్సింది మానవుడు!**

కోవిడ్ 19 నేపథ్యంలో ఆలోచిస్తే "ఒక ప్రాథమిక జీవి బారిన ఒక ఉన్నత స్థాయి జీవి పడ్డది" అనేది అశాస్త్రీయ అవగాహన. నిజానికి మనుషులు ఎప్పుడూ ఉన్నత స్థాయి జన్యపర నిర్మాణం ద్వారా వైరస్‌లను దాటిపోలేదు. వాస్తవానికి మనుషుల సంక్లిష్ట జన్యు నిర్మాణమే సూక్ష్మాతి సూక్ష్మజీవులతో పోటీ పడాల్సి వస్తోంది. ఇలా వైరస్‌లు నిరంతరం రూపాంతరం చెందుతూ తమ మనుగడను కొనసాగిస్తున్నాయి. జీవుల్ని వివిధ రకాల జబ్బుల రూపంలో ప్రభావితం చేస్తున్నాయి. మొదటి, రెండవ తెరల కోవిడ్ వల్ల లక్షల మంది చనిపోయారు.

మూడవ తెరగా మారిన కొత్త రూపాలను (వేరియంట్లను) చూశాం. అయినా మనుషుల ధోరణి మారడం లేదు. టీకా ఆవిష్కరణ గొప్ప పరిష్కారం చూపిస్తుందని ఆశించాంగానీ దాన్ని పేటెంట్ చట్టంలో ఇరికించి పూర్తి వ్యాపార వస్తువుగా మార్చేశారు. టీకా వాడుక ఉద్యమాలు ధనిక దేశాల్లో విస్తరించినంతగా పేద దేశాల్లో విస్తరించడం లేదు. పైగా వైరస్‌లు రూపాంతరం చెందుతూ పాత టీకాల ప్రభావాన్ని దిగజార్చే స్థాయికి చేరుకొంటున్నాయి. ఇలా సైన్సు, సాంకేతికాలు వ్యాపార వస్తువులవుతున్నంత కాలం వైరస్ లాంటి సూక్ష్మాతి సూక్ష్మజీవులు మనుషుల్ని వణికిస్తూనే వుంటాయి.

# ట్రంప్ సుంకాల బెదిరింపులు-పర్యవసానాలు

అధిక సుంకాలను విధిస్తానంటూ ట్రంప్ తక్కిన దేశాలను బెదిరిస్తున్నాడు. మొదట బ్రిక్స్ దేశాలను బెదిరించాడు. ఆ దేశాలు గనుక డాలర్ మాధ్యమంలో వ్యాపారం చేయడం మానుకుంటే వాటి సరుకులపై అమెరికాలో 100 శాతం దిగుమతి సుంకం విధిస్తానని ప్రకటించాడు. ఆ తర్వాత వంతు యూరోపియన్ యూనియన్ (ఇ.యు) దేశాలది. 2023లో ఆ దేశాలు అమెరికాకు చేస్తున్న ఎగుమతులు అమెరికా నుండి చేసుకుంటున్న దిగుమతుల కన్నా 208.7 బిలియన్ డాలర్ల మేరకు ఎక్కువగా ఉన్నాయి. అంటే వాటితో అమెరికా వాణిజ్యం లోటులో ఉంది. అందుచేత ఆ దేశాలు గనుక అమెరికా నుండి ముడిచమురు, సహజ వాయువు కొనుగోళ్ళను పెంచకపోతే ఆ దేశాల నుండి అమెరికాకు వచ్చే దిగుమతుల మీద సుంకాలను పెంచుతానని హెచ్చరించాడు. ఇవిగాక ప్రపంచంలో ఏ దేశం నుండి అయినా అమెరికాకు దిగుమతయ్యే సరుకులన్నింటి మీదా 10 శాతం సుంకం పెంచుతానని, ప్రత్యేకించి చైనా నుండి వచ్చే దిగుమతుల మీద 60 శాతం పెంచుతానని ప్రకటించాడు. 2023లో చైనా నుండి అమెరికాకు దిగుమతయ్యే సరుకులు ఎగుమతులకన్నా 279.4 బిలియన్ డాలర్ల మేరకు ఎక్కువగా ఉన్నాయి. 2018లోనైతే అవి 418 బిలియన్ డాలర్లు అధికంగా ఉన్నాయి. అప్పటి నుంచి కొంత తగ్గినా, ఇంకా చైనాతో అమెరికా వాణిజ్య లోటు గణనీయంగానే ఉంది. ఇలా విధించే అధిక సుంకాల ఫలితంగా ఆర్థిక రంగంలో ముఖ్యమైన పరిణామాలు జరుగుతాయి. ఇప్పటికీ ఇ.యు దేశాలు ఇంకా రష్యన్ ముడిచమురు, సహజ వాయువు దిగుమతుల మీద కొంతవరకూ ఆధారపడుతూనే వున్నాయి. అది కూడా లేకుండా మొత్తం అమెరికా నుండే కొనుగోలు చేస్తే అప్పుడు దానివలన ఇ.యు దేశాల్లో చమురు ధరలు ఏమీ పెరగకపోవచ్చు. కాని అమెరికాలో పెట్రోలు, సహజ వాయువు ధరలు కనీసం 30 శాతం పెరగుతాయి. ఇయు దేశాలు అదనంగా కొనుగోళ్ళు పెంచిన ఫలితంగా అమెరికన్ చమురు డిమాండ్ పెరుగుతుంది. ముడి చమురు అంతర్జాతీయ ధరలు ఒకే విధంగా ఉంటాయి గనుక ఇ.యు లో దాని ప్రభావం ఉండదు. కాని అమెరికా వద్ద చమురు నిల్వలు తగ్గిపోయి, ఆ దేశంలో పెరిగే డిమాండ్‌ను తట్టుకోవడానికి అక్కడ ధరలు పెరుగుతాయి. ఇలా పెరిగిన డిమాండ్‌ను తట్టుకోవడానికి అమెరికా తన చమురు ఉత్పత్తిని అందుకు తగినట్టు పెంచుతుందని ట్రంప్ ప్రకటించాడు. కాని అమెరికాలో చమురు ఉత్పత్తి వ్యాపారం అంతా ప్రైవేటు రంగంలోనే ఉంది. చమురు ఉత్పత్తిని పెంచాలంటే ప్రైవేటు కార్పొరేట్లు అందుకు అదనంగా పెట్టుబడులు పెట్టాలి. అది అంత తేలికేమీ కాదు. ముడిచమురు, సహజ వాయువులను వెలికి తీయడం అనేది పర్యావరణ సమస్యను పెంచుతుంది. పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడానికి అమెరికా ఆమోదించిన పరిమితులను ఉల్లంఘించడం అంత సులభసాధ్యం ఏమీ కాబోదు. దానిని దృష్టిలో ఉంచుకునే ప్రైవేటు పెట్టుబడిదారులు అదనపు పెట్టుబడులను పెట్టడానికి అంత ఉత్సాహాన్ని చూపకపోవచ్చు. అదే విధంగా బ్రిక్స్ దేశాల మీద 100 శాతం సుంకాన్ని అదనంగా విధించడం వలన ఆ దేశాలు దానికి ప్రతీకారంగా తీసుకునే చర్యలు అమెరికన్ ఎగుమతులను దెబ్బ తీసే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతానికి ఇవన్నీ ఇంకా ఆచరణ రూపం దాల్చలేదు. కాని అన్ని దిగుమతులపైనా 10 శాతం సుంకం పెంపు అనే ప్రతిపాదన, చైనా దిగుమతుల మీద 60 శాతం సుంకం పెంపు ప్రతిపాదన కార్యరూపం ధరించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ చర్యల పర్యవసానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద ఏ విధంగా ఉండబోతున్నాయో ఇప్పుడు చూద్దాం. కాస్సేపు ఈ రెండు చర్యలకూ తక్కిన దేశాల నుండి ప్రతీకార చర్యలు ఉండవనే అనుకుందాం. బైట దేశాల దిగుమతుల మీద సుంకాలు పెరిగితే వాటి ధరలు అమెరికాలో పెరుగుతాయి. అప్పుడు వాటికి బదులు అమెరికన్ ఉత్పత్తులనే కొనుగోలు చేయడానికి అక్కడి ప్రజలు మొగ్గు చూపుతారు. దానివలన అమెరికన్ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. ఆ డిమాండ్‌ను అందుకోడానికి వీలుగా అమెరికన్ కంపెనీలు తమ ఉత్పత్తిని పెంచవలసి వుంటుంది. దాని పర్యవసానంగా అమెరికాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో దిగుమతుల మీద సుంకాలు పెంచినందువలన వాటి ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా అమెరికన్ ప్రజల కొనుగోలుశక్తి దెబ్బ తింటుంది. అది ఉపాధి అవకాశాలు తగ్గిపోవడానికి దారి తీస్తుంది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ట్రంప్ ప్రభుత్వం గనుక 'పొదుపు' చర్యలు చేపట్టడం కూడా జరిగితే (అంటే ప్రజా సంక్షేమం మీద ఖర్చు తగ్గిస్తే) ప్రజల కొనుగోలు శక్తి ఇంకా బాగా తగ్గుతుంది. దాని వలన ఉపాధి ఇంకా ఎక్కువగా దెబ్బ తింటుంది. అయితే, రెండోవైపు దిగుమతుల మీద సుంకాలు పెంచినందువలన దేశీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగి దాని వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయి గనుక నికరంగా అమెరికాలో అటు ఉత్పత్తి, ఇటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అనుకుందాం. అయితే తక్కిన ప్రపంచంలో పరిణామాలు వేరేగా ఉంటాయి. అమెరికా విధించిన సుంకాల పెంపు వలన ఆ దేశాల నుండి అమెరికాకు జరిగే ఎగుమతులు తగ్గుతాయి. ఆ మేరకు తమ తమ దేశాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలు చేపట్టడం సాధ్యపడదు కనుక ఆ దేశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గుతాయి. నయా ఉదారవాద చట్రంలో చైనా మినహా తక్కిన దేశాలన్నీ ఉన్నాయి కనుక ఆ దేశాల ప్రభుత్వాలు తమ తమ దేశాల్లో డిమాండ్‌ను పెంచడానికి కావలసిన చర్యలను చేపట్టడం సాధ్యపడదు. అలా డిమాండ్‌ను పెంచాలంటే ప్రభుత్వం చేసే వ్యయాన్ని పెంచాలి. అందుకు తమ దేశ ద్రవ్యలోటునైనా పెంచాలి. లేదా పెట్టుబడిదారుల మీద అదనపు పన్నులనైనా వేయాలి. కాని ఈ రెండు రకాల చర్యలనూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అంగీకరించదు. అయినా దానిని లెక్క చేయకుండా ఏ దేశమైనా వ్యయాన్ని పెంచడానికి చర్యలు చేపడితే ఆ దేశం నుండి ద్రవ్య పెట్టుబడి క్షణాల్లో బైటకు తరలిపోతుంది. దాని ఫలితంగా ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ అస్థిరతకు లోనౌతుంది.

నిజానికి అమెరికాలో దిగుమతి సుంకాల పెంపు అనేది కూడా ఎంతో కొంత మేరకు నయా ఉదారవాద చట్రానికి భిన్నమైన చర్యగానే చెప్పవచ్చు. అటువంటి చర్యలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి కొంత వరకూ సహిస్తుంది. అదే గనుక ఏ దేశమైనా పెట్టుబడుల సంచారం మీద ఆంక్షలు విధిస్తే ఏ మాత్రమూ సహించదు. అందుకే ట్రంప్ పెట్టుబడుల కదలికలను నియంత్రించే విషయంలో ఒక్కమాట కూడా అనలేదు.

చైనా పరిస్థితి పూర్తిగా భిన్నం. నిజానికి కొంతకాలంగా అమెరికన్ ప్రభుత్వాలు తమ దేశంలోకి వచ్చిపడుతున్న చైనా ఉత్పత్తుల తాకిడి నుంచి తమ దేశాన్ని కాపాడుకోడానికి చర్యలు తీసుకుంటూనే వున్నాయి. అందుకే అమెరికాకు చైనా దిగుమతులు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. అయితే దాని ప్రభావాన్ని వీలైనంత మేరకు తగ్గించడానికి చైనా తన దేశీయ మార్కెట్ ను విస్తరించుకుంటోంది. ఇలా చైనా చేయగలగడానికి కారణం చైనా ఆర్థిక వ్యవస్థ, అందులో ఎన్ని రకాల మార్పులు జరిగినా, ఇప్పటికీ ప్రధానంగా ప్రభుత్వ నియంత్రణలో నడిచే వ్యవస్థగానే కొనసాగుతోంది. అక్కడ రాజకీయ నిర్ణయాలకు లోబడి ఆర్థిక వ్యవహారాలు సాగుతాయి. ఇంకా అక్కడ ప్రభుత్వ రంగమే గణనీయమైన భాగంగా ఉంది. పెట్టుబడిదారుల చేతుల్లో లేని ఈ భాగంలో పెట్టుబడికి, వేతనాలకు సంబంధించిన నిర్ణయాలన్నీ ప్రభుత్వమే చేస్తుంది. తక్కిన ప్రపంచంలో కార్మికుల నిజ వేతనాలు దాదాపు స్తంభించిపోయివున్న ప్రస్తుత కాలంలో చైనాలో కార్మికుల నిజవేతనాలు పెరుగుతున్నాయి. ఇందుకు కారణం అక్కడ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలే. అందుచేత చైనాలోని దేశీయ మార్కెట్ విస్తరణను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆదేశాలు అడ్డుకోలేవు. కాని తక్కిన పెట్టుబడిదారీ దేశాల్లో అడ్డుకోగలుగుతాయి. ఈ కారణంగా అమెరికా విధించే అధిక సుంకాల ప్రభావం వలన చైనా మినహా తక్కిన ప్రపంచ దేశాల్లో ఆర్థిక మాంద్యం మరింత తీవ్రం అవుతుంది (నయా ఉదారవాద చట్రం నుండి బైట పడినప్పుడే ఈ పరిస్థితి నుండి బైట పడడం సాధ్యం). మూడవ ప్రపంచ దేశాల్లో, ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఈ తీవ్రత మరి కాస్త ఎక్కువగా ఉంటుంది.

అమెరికాలో ట్రంప్ దిగుమతి సుంకాలు పెంచితే మౌన ముద్ర పాటించే బ్రెట్టన్‌వుడ్ సంస్థలు మూడవ ప్రపంచ దేశాలకు మాత్రం అటువంటి రక్షణాత్మక చర్యలు చేపట్టడద్దని, స్వేచ్ఛా వ్యాపారం చాలా విశిష్టమైనదని జ్ఞానబోధలు చేస్తాయి. దానితోబాటు ఆ దేశాలు ద్రవ్యలోటును నియంత్రించే విషయంలో షరతులకు కచ్చితంగా లోబడి వుండేలా ఒత్తిడి చేస్తాయి. ఆ విధంగా మూడవ ప్రపంచ దేశాలన్నీ నిస్సహాయంగా అమెరికన్ ప్రభుత్వం తీసుకునే రక్షణాత్మక చర్యల దుష్ప్రభావాన్ని భరించవలసి వస్తుంది. దానితోబాటు నానాటికీ తీవ్రమయ్యే ఆర్థిక మాంద్యం ప్రభావాన్ని కూడా మోయవలసి వుంటుంది. ఆఇలా ఆర్థిక మాంద్యం తీవ్రం అవుతున్నకొద్దీ, రెండో పక్క నయా ఫాసిస్టు ధోరణులు కూడా ప్రపంచవ్యాప్తంగా బలపడతాయి. ఆర్థిక సంక్షోభ కాలంలో కార్పొరేట్లకు, నయా ఫాసిస్టు శక్తులకు నడుమ బంధం బలంగా ఏర్పడుతుంది. ఆ సంక్షోభం ముదురుతున్నకొద్దీ ఈ బంధం కూడా మరింత బలపడుతుంది. ఏవో కొన్ని మైనారిటీ సెక్షన్ల ప్రజలను శత్రువులుగా చిత్రించి సమాజ జీవిత వాస్తవాల నుండి ప్రజల దృష్టిని పక్కకు మరల్చే ప్రచారం ఉధృతమౌతుంది.

పెట్టుబడిదారీ విధానం ముందుకు సాగుతున్నకొద్దీ ప్రజలు సోషలిజం లేదా ఆటవిక వ్యవస్థ–ఈ రెండింటిలో ఏదో ఒకదానిని ఎంచుకోక తప్పని అనివార్య పరిస్థితి ఏర్పడుతుందని రోజా లగ్సెంబర్గ్ చెప్పినది నేడు వాస్తవ రూపం ధరిస్తోంది. పెట్టుబడిదారీ విధానపు తాజా దశ అయిన నయా ఉదారవాద వ్యవస్థ ముందు ఇప్పుడున్న దారులన్నీ మూసుకుపోయాయి. అది ప్రపంచ వ్యాప్తంగా మానవ సమాజాన్ని ఆటవిక స్వభావం గల నయా ఫాసిజం వైపు నెడుతోంది. ఈ పరిస్థితి నుండి బైట పడడానికి సోషలిజం కోసం పోరాడడం ఒక్కటే మార్గం.

# శాంతినికేతన్‌లో 2025 సంవత్సరాలకు స్వాగతం పలుకుతూ




**సత్యమేవ జయతే -సదాశివపేట్ :** సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో 2024 సంవత్సరం పాత చేదు జ్ఞాపకాలను మరిచిపోయి ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం తెలియజేస్తూ స్వాగతం పలుకుతూ 2025 ఆకారంలో విద్యార్థులు కూర్చొని పాఠశాల ఉపాధ్యాయులకు పోషకులకు పాఠశాలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈరోజు క్యాలెండర్ లో సంవత్సరం మారుతున్న రోజు మన దిన చర్యలు ఆంగ్ల క్యాలెండర్ ను అనుసరించి అన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి .కాబట్టి 2024 వరకు మనుషుల మధ్య తరాతమ్యాలు భేదాలు ఏమున్నా మరిచిపోయి నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభించుకొని శాంతినికేతన్ విద్యాలయం శ్రేయోభిలాషులు అందరూ కూడా దినదిన అభివృద్ధి చెందుతూ సంవత్సరం కాలం పాటు సుఖశాంతులతో ఉండాలని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు పోషకులకు శ్రేయోభిలాషులకు నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభోత్సవ శుభాకాంక్షలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాలిపటేల్ అరవిందశ్రీ పత్రికాముఖంగా తెలియజేశారు

# దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్ల కార్డులతో నిరసన**




**సత్యమేవ జయతే ఖమ్మం ఖమ్మం, డిసెంబర్ 31 :** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత హెడ్మాస్టర్ రాములును 50 మంది మతోన్మాద ముసుగులో కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన దుండగుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, అంబెద్కర్ ప్రజా సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రధానోపాధ్యాయుడుపై దాడిని ఖండిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో అక్కడికి ఇక్కడికి తిరగటం వల్ల 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు అతనికి చూడక కాలు తాకడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాలపైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకున్న వారు మరి కొంత మంది సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి మొత్తం 50 మంది జైశ్రీరామ్, జైఅయ్యప్ప అనుకుంటూ ప్రదానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని, పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారు ఇది మతోన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్య అని వారు విమర్శించారు. ఆచార్యదేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు. తండ్రి, కొడుకు కాళ్లు మొక్కడం ఎక్కడైనా చూసామా అని వారు ప్రశ్నించారు? కాళ్లు మొక్కించే ట్రెండ్‌లో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్‌ఎం ను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం హేయనీయమన్నారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు తక్షణమే జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, పౌర సమాజం ఖండించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, సి హెచ్ వీరభద్రం, జె. కిరణ్, గుమ్మడి భిక్షం, గొర్రిముచ్చు శాంతయ్య, మండల జగదీశ్, వ్య కా స నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పడిగేల నాగేశ్వరరావు, కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ ఏ ఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ జంప్లో సంగారెడ్డికి చెందిన బంగారు పథకాన్ని సాధించిన కొన్యాల సాయి తేజ



**సత్యమేవ జయతే- సంగారెడ్డి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్పులో భాగంగా వరంగల్ లో జరుగుతున్నటువంటి సీఎం కప్పులో అండర్ 16 బాలుర లాంగ్ జంప్విభాగంలో మన సంగారెడ్డికి చెందినటువంటి కొన్యాల సాయి తేజ తండ్రి పేరు శ్రీనివాస్ బంగారు పథకాన్ని గెలిశారు కొన్యాల సాయి తేజ బంగారు పతకాన్ని గెలిచినందుకు సంగారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సంగారెడ్డి 6 వార్డు కౌన్సిలర్ మహమ్మద్ సోహెల్ అలీ బీటెక్, ఎల్ ఎల్ బి కొన్యాల సాయి తేజను అభినందించారు అలాగే జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మరియు జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఎండి జావేద్ అలీ బంగారు పతకం సాధించిన ప్రత్యేకంగా అభినందించారు.

## కార్యకర్తను పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే-నారాయణఖేడ్:** నారాయణఖేడ్ మండలం చాల్లికు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మిట్టల్ నాయక్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్‌రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్, నాయక్ మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు పిరప్పా, హనుమారెడ్డి, శంకర్ నాయక్, రమేష్, తుకారం,తారా సింగ్ తదితరులు ఉన్నారు.

## ఏపీలో భారీగా లిక్కర్ సేల్స్ !



**సత్యమేవ జయతే ఆంధ్ర ప్రదేశ్ :** ఏపీలో మద్యం అమ్మకాలకు సంబంధించి ఎక్సైజ్ శాఖ లెక్కలు విడుదల చేసింది. కొత్త మద్యం షాపులు అందుబాటు లోకి వచ్చిన తర్వాత భారీగా మద్యం విక్రయాలు పెరిగినట్లు తెలిపింది.

గత 75రోజుల్లో ఏకంగా రూ.6312కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ఏపీ ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. బార్లు, వైన్ల ద్వారా జరిగిన మద్యం అమ్మకాలకు సంబంధించి ఈ ఏడాది లెక్కలను అధికారులు ప్రకటించారు...

## స్థానికత'పై కమిటీ చైర్మన్‌గా ఆచార్య బాలకిష్టారెడ్డి

**- వారంలో సర్కారుకు నివేదిక**



**సత్యమేవ జయతే -హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2025–26) ఇంజినీరింగ్, ఇతర ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి లోకల్, నాన్ లోకల్‌ను నిర్ధారించేందుకు విధివిధానాల రూపకల్పనపై అధ్యయనం చేసేందుకు నలుగురు అధికారులతో ప్రభుత్వం కమిటీని నియమించింది. కమిటీ చైర్మన్‌గా ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, కన్వీనర్‌గా రాష్ట్ర సాంకేతిక, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సభ్యులుగా ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డిని నియమించారు. రాష్ట్ర విభజన పూర్తయి పదేళ్లు కావడంతో ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర ప్రవేశాల్లో స్థానికతపై ప్రామాణికతను నిర్ధారించాల్సి ఉంది. ఇంజినీరింగ్ నోటిఫికేషన్ 2024 జూన్ 2వ తేదీ నాటికే వచ్చినందున పాత విధానంలోనే ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరిపారు. అంటే 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉంటే స్థానికులవుతారు. 15 శాతం కోటా కింద తెలంగాణతోపాటు ఏపీ విద్యార్థులు కూడా పోటీపడే అవకాశం ఇచ్చారు. ఈసారి ప్రవేశాలకు 371(డి) అధికరణం వర్తిస్తుందా? లేదా? అన్న సందేహం నెలకొంది. దానికితోడు 15 శాతం కోటా కింద తెలంగాణలో గతంలో నివసించి ఉద్యోగ, వ్యాపారరీత్యా ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన పిల్లలు కూడా ఇప్పటివరకు సీట్లు దక్కించుకుంటున్నారు. ఇప్పుడు ఈ కోటా తొలగిస్తే ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన తెలంగాణ కుటుంబాల పిల్లల పరిస్థితి ఏంటనే ప్రశ్న తలెత్తుతోంది. ఎంబీబీఎస్ ప్రవేశాల్లోనూ గందరగోళం నెలకొని ఉండటంతో అన్ని కోణాల్లో చర్చించి ఈ కమిటీ ప్రభుత్వానికి వారంలో నివేదిక అందజేయనుంది. కమిటీ తొలి సమావేశం మంగళవారం జరగనుంది.

## ఘనంగా కొడారి వెంకటేష్ పటేల్ గారి జన్మదిన వేడుకలు




**సత్యమేవ జయతే- కుత్బుల్లాపూర్ :** మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొడారి వెంకటేష్ పటేల్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొని హార్దిక శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ హౌస్ బేకరీ నిసంగారెడ్డి MNR చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్, బేకరీని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్










**సత్యమేవ జయతే- సంగారెడ్డి :** సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంగళవారం ఎమ్మెన్నార్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ బేకరీని గారు నిర్వాహకులతో కలసి ప్రారంభించారు... నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారిని శాలువాతో సన్మానించారు... నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ యాజమాన్యానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు శుభాకాంక్షలు తెలిపారు...కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మాజీ జడ్పిటిసిలు కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్ , పుల్లారెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా తపాలా శాఖ సేవలు

**- పట్టణంలో పెరుగుతున్న కాలనీలు**

**- కొన్నేళ్లుగా నలుగురే పోస్ట్ మ్యాన్లు**

**- గుట్టలుగా పేరుకుపోయిన ఆధార్ కార్డులు**




**సత్యమేవ జయతే-షాద్ నగర్ :** షాద్నగర్ పట్టణంలోని తపాలా శాఖ సేవలు అస్తవ్యస్తంగా మారాయి. పట్టణం రోజురోజుకు విస్తరిస్తూ ఎన్నో నూతన కాలనీలు వెలుస్తున్నాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా తపాలా కార్యాలయంలో కేవలం నలుగురు పోస్ట్ మ్యాన్లు మాత్రమే ఉన్నారు. ఇటీవల ఒక పోస్ట్ మ్యాన్ బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం ముగ్గురు మాత్రమే మిగిలారు. ఇదిలా ఉండగా.... ఆధార్ కార్డులు అప్డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించడంతో హుటాహుటిన వేలాది మంది తమ ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవడం జరిగింది. అయితే అప్డేట్ అయిన నూతన ఆధార్ కార్డులు స్థానిక తపాలా కార్యాలయానికి కుప్పలు కుప్పలుగా చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో అందరూ తమ నూతన ఆధార్ కార్డుల కోసం కొన్ని నెలలుగా ఎదురు చూస్తూ వస్తున్నారు. కాగా కేవలం ముగ్గురు పోస్ట్ మ్యాన్లు మాత్రమే ఉండడంతో నేటి వరకు ఎవరికి కూడా ఆధార్ కార్డులు అందించలేకపోతున్నారు. దీంతో చాలా మంది తెలియక మీ సేవా కేంద్రాలకు వెళ్లి అప్డేట్ చెజుకున్న తమ ఆధార్ కార్డులు నేటివరకు తమకు అందలేదని వాపోతున్నారు. మీ ఆధార్ కార్డులన్ని తపాలా కార్యాలయానికి ఎప్పుడో చేరాయని మీ సేవా నిర్వాహకులు సమాధానం ఇస్తున్నారు. దీంతో ప్రజలకు దిక్కు తోచని పరిస్థితి నెలకొంది. షాద్ నగర్ - ఫరూఖ్ నగర్ జంట పట్టణాలకు చెందిన వేలాది ప్రజలకు నేటి వరకు ఆధార్ కార్డులు అందలేదు. స్థానిక పోస్ట్ ఆఫీస్ అధికారి ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి ఒక్కరికి వెంటనే అప్డేట్ అయిన ఆధార్ కార్డులను ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి పంపించాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు..

## రేపు మాజి మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు గారు జహీరాబాద్ పర్యటన



**సత్యమేవ జయతే -న్యాల్కల్ :** న్యాల్కల్ మండలం రేజింతల్ గ్రామంలో శ్రీ కంచి కామకోటి పీఠం, శ్రీమఠం సంస్థానం స్వయంభూ శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి 225వ జయంతి మహోత్సవాల సందర్భంగా తేదీ 01.01.2025లి నాడు సమయం ఉదయం 10గంటలకు జరిగే శ్రీ సిద్ది వినాయక స్వామి వారికి అభిషేకం,తదితర పూజా కార్యక్రమలలో లిగౌరవ మాజి మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గారులిపాల్గొననున్నారు.కావున ఇట్టి కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు డైరక్టర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు డైరెక్టర్లు,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్లు డైరెక్టర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ పట్టణ అధ్యక్షులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్‌లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు ,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు తాజా మాజీ సర్పంచ్‌లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు ఉప సర్పంచులు ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ ,బిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాల్సిందిగా కోరారు.

సత్యమేవ జయతే


బుధవారం 01 జనవరి 2025

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే –మనూర్ :** మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన షబ్బీర్ మియా గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు సేట్, మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, నాయకులు సమీ, వడ్ల సంగన్న, అఫ్జల్, నాగిరెడ్డి, విట్టల్, మహమ్మ, రఫీ, మహమ్మద్ తదితరులు ఉన్నారు.

**సత్యమేవ జయతే-జడ్చర్ల :** జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.







## ప్రతి మనిషికి బాధలు,కష్టాలు ఉన్నాయి.. కష్టాలను అధికమించి చిరునవ్వుతో బ్రతికే వాడే మనిషి.!!



**సత్యమేవ జయతే –**
కొందరికి డబ్బులు లేవనే బాధ.
కొందరికి శారరిక బాధ..
కొందరికి మానసిక భాద...
కొందరికి బంధాల బాధ..
కొందరికి ఎలా బ్రతకాలో బాధ...
కొందరికి ఎందుకు బ్రతకాలో బాధ...
పేదవాడికి ఒక్క పూట అన్నం దొరకక బాధ..
ధనవంతుడికి తిన్న అన్నం అరగక భాద...
ఒకడికి ఉన్నత స్థాయి కి ఎదగాలనే బాధ...
ఇంకొకడికి ఎదిగేవాడికి కిందికి ఎలా లాగాలనే బాధ...

ప్రతి మనిషికి ఎదో ఒక బాధతోనే బ్రతుకుతున్నారు..
బాధలను తట్టుకొని నిలబడ్డవాళ్లే మనిషిగా బ్రతుకుతున్నారు..
బాధలను కృంగిపోయే వాళ్ళు
బ్రతకలేక చస్తున్నారు..

## సిని పరిశ్రమ తెలంగాణ నుండి ఆంధ్రకి పొతే ఎం జరుగుతుందీ

**సత్యమేవ జయతే –** విషయం : తెలంగాణ నుండి సినీ పరిశ్రమ పోవడం వాళ్ళ తెలంగాణకి నష్టం అనేదానికంటే లాబాలే ఎక్కువ సినీ పరిశ్రమ వాళ్ళ ఇప్పుడు ఉన్నటువంటి ఆంధ్ర సినీ పరిశ్రమలో ఉన్నటువంటి పెద్ద హీరోలమని చేప్పుకున్తున్నటువంటి ప్రతి హీరోకి కావొచ్చు మేము స్టార్ హీరోలమని చెప్పుకున్నటువంటి వాళ్ళకి సూటిగా సవాల్ విసురుతున్న సినిమా ఇండస్ట్రీ అనేటటువంటి తెలంగాణలో ఉన్నప్పటికీ తెలంగాణలో ఎంతమందిని సినీ పరిశ్రమలో ఇప్పటి వరకి హీరోలుగా ఎంత మందిని ఈ తెలంగాణకి పరిచయం చేయగాలిగారు ఎంత మందిని హిరోయ్నులుగా పరిచేయం చేయగలిగినారు ఎంత మందిని తెలంగాణ కమిడియన్లుగా ఎంత మందిని తెలంగాణ వాళ్ళని పరిచేయం చేయగలిగినారు తెలంగాణ వాళ్ళని కాస్టింగ్ కవ్చ్ గా మీరు ఎదగానిచ్చారు ఒక హీరో కొడుకు హీరో అవుతున్నాడు సినీ పరిశ్రమలో మీలో మీరే హీరోలుగా ఎదుగుతున్నారు తప్పా మా తెలంగాణ వాళ్ళని ఎదగనివ్వడం లేదు కాబట్టి సినీ పరిశ్రమ తెలంగాణ నుంచి ఆంధ్రకి వెళ్ళిపోవడం వాళ్ళ తెలంగాణకి వచ్చే



నష్టం ఏమి లేదు మా తెలంగాణలో ఉన్న నటినతులతో మళ్లి మా తెలంగాణలో సినీ పరిశ్రమని అద్భుతముగా నిర్మించుకోగలం. తెలంగాణ నుండి మీరు పొందిన లబ్ధీ కంటే మేము నష్ట పాయిందే ఎక్కువ మొన్న జరిగినటువంటి పుష్ప 2 తొక్కిసలాటలో మనించీనటువంటి ప్రేక్షకుల్ల గతములో కూడా ఎన్నో సంగటనలు తెలంగాణ ప్రాంత ప్రజలు ఎదురుకున్నారు కానీ మీ సినీ పరిశ్రమ వళ్ళ మీ సినీ పరిశ్రమ కోట్లకి పడగలెత్తారు ప్రేక్షకులు మాత్రం ప్రాణాలు కోల్పోయారు కాబట్టి ఈ ఆంధ్ర సినీ పరిశ్రమ వాళ్ళ తెలంగాణకి వొరిగిందేమీలేదు ....

సినీ పరిశ్రమకి తెలంగాణ ఇచ్చిన దానికంటే సినీ పరిశ్రమ తెలంగాణకి శున్యమే. మీ సినీ పరిశ్రమలో హీరోలుగా చలామణి అవుతున్న మీ కంటే గొప్ప నటులు గొప్ప హీరోలు ఈ తెలంగాణలో ఉన్నారు. కానీ ఈ సినీ పరిశ్రమ చుట్టూ సినీ పరిశ్రమలో ఉన్న పెత్తందారులు కావొచ్చు తెలంగాణ నుంచి ఉన్న రాజకియ్య నాయకులు కవోచ్చు సినీ పరిశ్రమ వాళ్ళు విసిరేస్తున్న ఎంగిలి మెతుకుల కోసం ఆదారపడి తెలంగాణ ప్రాంత యువతని ఎదగానివ్వడం లేదు. ఎంత తొందరగా విలు అయితే మీ సినీ పరిశ్రమని మా ప్రాంతం నుండి తరలిస్తే మేము అంత తొందరగా మా బిడ్డలని హీరోలుగా హీరోయ్నులుగా తీర్చి దిద్దుకుంటాం ఇది తెలంగాణ బిడ్డలుగా మా సవాల్ .....!!!!!

మీ మల్లేష్ గౌడ్ సంగారెడ్డి

## సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని, BRS నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

**సత్యమేవ జయతే –**ముఖ్యంగా విద్యాశాఖలో ఉన్న ఉద్యోగుల పరిస్థితులు చాలా కీలకంగా ఉన్నాయి. రాష్ట్రంలో శిక్షణ పొందిన 19600 మందికి పైగా ఉద్యోగులు, వివిధ స్థాయిలలో పని చేస్తున్నారు, వీరిలో చాలా మంది ఆర్థికంగా వెనుకబడినవారిని తెలిపారు.

ప్రస్తుత పరిస్థితి:
- రాష్ట్రంలో 18 సంవత్సరాల నుండి సమగ్ర శిక్షలో 455 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.
- ఈ ఉద్యోగులు విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నా, వారి ఆర్థిక స్థితి మరియు ఉద్యోగ భద్రతపై అనేక సమస్యలు ఎదురుకుంటున్నారు

డిమాండ్లు:



1. ఉద్యోగ నియమీకరణ: సమగ్ర శిక్షలోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.
2. పే స్కేల్ అమలు: ఉద్యోగుల పే స్కేల్ వెంటనే అమలు చేయాలి.

ఈ డిమాండ్లపై గతంలో నిరసనలు నిర్వహించబడ్డాయి. 2023 సెప్టెంబర్ 13న, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నిరసనకు వచ్చిన ఉద్యోగులకు మద్దతు అందించి, వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు కానీ నెరవేర్చలేదు. ఉద్యోగుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని, వారి డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పై పోరాడేది ఎర్రజెండానే

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం సమరశీల పోరాటాలు**

**సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభలను25 26 27 28 జనవరి2025లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలి**

**ఎదురుగూడెం శాఖ పరిధిలో ఇంటింటికి సిపిఎం విరలాల సేకరణ చేయడం జరిగింది**

**సత్యమేవ జయతే –కొండాపూర్** ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే అని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం సమరశీల పోరాటాలు చేస్తుంది అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య అన్నారు .

రాజయ్య మాట్లాడుతూ పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు చేస్తూ గద్దెనెక్కినాక ప్రజలను మర్చిపోతున్నారని



అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులు ఉద్యోగులు ప్రజలకు వ్యతిరేకంగా విధానాల ని అవలంబిస్తూ అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ల కు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రభుత్వంపై వస్తున్న సంతృప్తిని సైడ్ చేయడం కోసం మతోన్మాద ఎజెండాను అమలు చేస్తుందని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెద్ద ఎత్తున పెంచి సామాన్య ప్రజల పై భారాలు వేస్తుందని అన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకిక విలువలపై దాడి చేస్తుందని అన్నారు. వీటిని ప్రజలు ఐక్యంగా చెప్పి కొట్టాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అండగా సిపిఎం ఎర్రజెండా ఉంటదని అన్నారు. సిపిఎం బి నరసింహా రెడ్డి



మాట్లాడుతూ పేదల భూములు గుంజుకొని పెద్దలకు అప్పచెబుతున్నారని అన్నారు. ధరణిలో పేదల అసైన్మెంట్ భూములకు నేటికీ అనేక గ్రామాలలో పట్టా పాస్ పుస్తకాలు రాలేదని అన్నారు. పేదలకు భూములు పంచింది ఇళ్ల స్థలాల కోసం పోరాడింది కమ్యూనిస్టుల ఎర్రజెండానే అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం అన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు .

ఈ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుల బాబురావు శాఖ పార్టీ సభ్యులు వెంకట్ రెడ్డి రఘుపతి సంజీవులు ప్రభాకర్ మరియమ్మ అర్జున్ దర్శన్ తదితరులు పాల్గొన్నారు

## రూ. 56.23 లక్షల విలువ అల్ప్రాజోలం పట్టి వేత

**రూ. 40 లక్షల కారు, ఇద్దరు నిందితుల అరెస్టు**

**సత్యమేవ జయతే– సంగారెడ్డి**నిషేదిత ఎన్‌డీపీఎస్ డ్రగ్స్‌గా పిలువబడే అల్ప్రాజోలం టాబ్లెట్స్, కోడినెట్ సిరప్ బాటిళ్లను సంగారెడ్డి జి ల్లా జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే..కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రూ. 40 లక్షల ఖరీద్కైన కారులో అల్ప్రాజోలం టాబ్లెట్స్ , కోడినెట్ సిరప్ బాటిళ్లను తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు సంగారెడ్డి జి ల్లా జహీరాబాద్ మంగిడి ఆర్‌టీఏ చెక్‌పోస్టు వద్ద ఆహనాల తనిఖీల్లో భాగంగా కారును నిలిపి తనిఖీలు చేస్తు ఉండగా అందులో అల్ప్రాజోలం రూ.15.95 లక్షల విలువ చేసే 7500 ఆల్ప్రోజోలం టాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. టాబ్లెట్లతోపాటు రూ. 28 వేల విలువ చేసే 150 నిషేధిత కోడినేట్ సిరప్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు రూ.40 లక్షల విలువ చేసే కారును




కూడ స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో కారు ఆల్ప్రోజోలం టాబ్లెట్లను తీసుక వస్తున్న ఎండీ అస్లమ్ , ఎండీ అలీమ్‌ఖాన్ లను అరెస్టు చేశారు.కర్ణాటక నుంచి ఆల్ప్రోజోలం టాబ్లెట్లను తీసుకొని వచ్చి మసాబ్‌ట్యాంక్ ప్రాంతంలోని అనుమతి లేని షాద్ మెడికల్ షాపులో అమ్మకాలు జరుపుతుంటారు. నిషేది ఆల్ప్రోజోలం టాబ్లెట్లను డ్రగ్ ఇన్స్పెక్టర్లతో పరీక్షలు చేయించి వారి నిర్ధారణ అనంతరం కేసులు నమోదు చేసినట్లు మెదక్ అసిస్టెంట్ కమిషనర్



జి . శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆల్ప్రోజోలం టాబ్లెట్లను పట్టుకున్న టీమ్‌లో సీఐ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్సై బి.యాదయ్య, కానిస్టేబుళు కెఏ సతీష్, జె. రామారావు నాయక్, ప్రహ్లాద్‌రెడ్డి, డి. వివేక్, ఖరీవ్‌లు ఉన్నారు.ఆల్ప్రోజోలం టాబ్లెట్లను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులను, సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, అసిస్టేంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## నేడు మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశ సమాచారం.



**సత్యమేవ జయతే సంగారెడ్డి**నేడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మీడియా సమావేశాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ మీడియా సమావేశంలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించనున్నారు.మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు.. ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ , మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి చంటి క్రాంతి కిరణ్ , మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పాల్గొంటారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ. చెన్నూరి రూపేష్,




**సత్యమేవ జయతే –సంగారెడ్డి**
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి–2025 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్–1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సత్యమేవ జయతే



# నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ అక్రమ రవాణాను చేధించిన సంగారెడ్డి జిల్లా సిసియస్, గుమ్మడిదల పోలీసులు..

**సుమారు రూ 3.5 లక్షల విలువ గల 350 గ్రాముల ఆల్ప్రాజోలం టైప్, ఒక బైక్, 4-సెల్ ఫోన్ లు సీజ్..**

**పోలీసుల అదుపులో నిందితుడు**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**




**సత్యమేవ జయతే సంగారెడ్డి** నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ అక్రమ రవాణాను చేధించిన సంగారెడ్డి జిల్లా సిసియస్, గుమ్మడిదల పోలీసులు.. సుమారు రూ 3.5 లక్షల విలువ గల 350 గ్రాముల ఆల్ప్రాజోలం టైప్, ఒక బైక్, 4-సెల్ ఫోన్ లు సీజ్.. పోలీసుల అదుపులో నిందితుడు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు మంగళ వారం నాడు ఉదయం అందాజ 11 గంటల సమయంలో సిసియస్, గుమ్మడిదల పోలీసులు గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గుమ్మడిదల వైపు నుండి అనుమానాస్పదంగా వస్తున్న ఒక బైక్ (నెంబర్ లేనిది)ను ఆపి తనిఖీ చేయగా అట్టి వ్యక్తి వద్ద 350 గ్రాముల నిషేధిత ఆల్ప్రాజోలం గుర్తించారు నిందితుని వివరాలు తెలుసుకొనగా డోల్లురి సాయిలు ఏ రాజు తండ్రి కిష్టయ్య, వయసు: 51 సంవత్సరాలు, కులము: గౌడ్స్, వృత్తి: కల్లు వ్యాపారము, నివాసము హౌస్ నెంబర్ 2-41, గడి పెద్దాపురం గ్రామం, అల్లాదుర్గం మండల్, సంగారెడ్డి జిల్లా. అని తెలిపినాడు.

వివరాలలోకి వెళితే: నిందితుడు %గూ%4- సాయిలు ఏ రాజు అదే గ్రామానికి చెందిన గౌడ సంఘం సొసైటీలో కల్లు డిపోను లీజుకు తీసుకొని కల్లు వ్యాపారం చేస్తున్నాడు. ఎలాగైనా తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని అతని చిన్న నాన్న అయినటువంటి %గూ%3- లింగన్నవారి నారాయణమూర్తికి చెప్పగా, నారాయణమూర్తి అతనికి తెలిసిన వ్యక్తి %గూ%2- అశోక్ గౌడ్, గ్రామం: ముదిమాణిక్యం అను వ్యక్తి ఆల్ప్రాజోలం అమ్ముతాడని, అట్టి ఆల్ప్రాజోలం మనం కూడా తీసుకొని ఎక్కువ ధరకు అమ్మి, అధిక డబ్బులు సంపాదించవచ్చు అని సాయిలు ఏ రాజుతో చెప్పి %గూ%3- లింగన్నగారి నారాయణమూర్తి %గూ%2- అశోక్ గౌడ్ నుండి 350 గ్రాముల ఆల్ప్రాజోలం తీసుకొని వచ్చి, %గూ%1-సాయిలు ఏ రాజుకు తేదీ: 31.12.2024 నాడు ఉదయం అందజ 8 గంటలకు ఇవ్వగా, అట్టి 350 గ్రాముల ఆల్ప్రాజోలంను ఎక్కువ ధరకు అమ్ముకుందామని సాయిలు ఏ రాజు తన రీజిస్ట్రేషన్ లేని హీరోహోండా గ్లామర్ బైక్ పై హైదరాబాద్ కు బయలుదేరి వెళు తుండగా సిసియస్- సంగారెడ్డి, గుమ్మడిదల పోలీసులు గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద అదుపులోనికి తీసుకోవడం జరిగింది. పై నిందితులు %గూ%3-నారాయణమూర్తి, A%2- అశోక్ గౌడ్ లను కూడా అదుపులోకి తీసుకొనగా A1- ( గుర్తు తెలియని వ్యక్తి నివాసం పటాన్ చెర్వు) పరాలరీలో ఉన్నాడు.

విచారణలో తెలిసినది ఏమనగా A2- అశోక్ గౌడ్ కు ఒక గుర్తుతెలియని వ్యక్తి %గూ%1తో ఫోన్లో పరిచయం ఏర్పడి, ముత్తంగి వద్దకు వచ్చి ఆల్ప్రాజోలం అమ్మి వెళ్ళేవాడు అని తెలుస్తుంది. అట్టి ఆల్ప్రాజోలం పౌడర్ విలువ రూపాయలు: 3,50,000/- లు ఉంటుంది. క్రైమ్ నెంబర్ 231/2024 సెక్షన్ 8(%c) r/w 22(c%), 29 €|˜t %NDPS Act% గుమ్మడిదల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.

నిందితులు వివరాలు:

A%-1 తెలియని అపరాధి (పరాలరీలో ఉన్నాడు)

A%-2 కలాలి అశోక్ గౌడ్ తండ్రి చంద్రయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: కుల వృత్తి, నివాసం ముదిమాణిక్యం, పుల్కల్ మండలం, సంగారెడ్డి జిల్లా.

A%-3 లింగన్నగారినారాయణమూర్తి గౌడ్ తండ్రి లింగయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: తారెల్మ గ్రామం, అందోలు మండలం, సంగారెడ్డి జిల్లా.

A%-4 డొల్లూరి సాయిలు ఏ రాజు తండ్రి కిష్టయ్య, వయస్సు: 51 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, నివాసం గడిపెద్దాపురం గ్రామం, అల్లదుర్గం మండలం, మెదక్ జిల్లా.

జిల్లా ప్రజలకు విజ్ఞప్తి:

ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిది, అనేక మంది యువకులు/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుంది. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున యువత/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి బారిన పడవద్దని సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ, TG-NAB%, పోలీసుల విజ్ఞప్తి.

జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా మీ పరిసర ప్రాంతాలలో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా పోలీసులకు %o-ఛీఎ% నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని ఎస్పీ గారు జిల్లా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ సిసియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులనే దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ రాబందులు.. రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుంది. మరి ముఖ్యంగా అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తోంది రేవంత్ సర్కార్. రైతుబంధును ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వరి ధాన్యం తూకం విషయంలో రైతులను మోసం చేస్తున్నారు. ఐకేపీ సెంటర్ల వద్ద కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేస్తూ దోపిడీకి తెరలేపారు. అన్నదాతకు జరుగుతున్న మోసాలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద




ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




సత్యమేవ జయతే -పుల్కల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పుల్కల్ బ్రాంచ్ నందు ఈరోజు నూతన సంవత్సరం2025వ సంవత్సర సంబంధించి నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన బ్రాంచ్ మేనేజర్ రాజా నర్సింలు అలాగే గత మూడున్నర సంవత్సరాలుగా పుల్కల్ బ్రాంచ్ లో ఫీల్డ్ ఆఫీసర్గా సేవలు అందించిన మర్రి వాగు మురళి కృష్ణ బదిలీ సందర్భంగా ఆయనకు బ్యాంకు సిబ్బంది తరపున వీడుకోలు పలుకుతూ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా సహకార బ్యాంకు పుల్కల్ బ్రాంచ్ నందు ఖాతాదారులకు అందిస్తున్న సేవలను రైతు నేస్తం రుణాలు స్వయంకృషి సంఘాల రుణాలు అలాగే బంగారు ఆభరణ పై ఇస్తున్న రుణాలను ఖాతాదారులు సద్వినియోగ పరచుకోవాలని మేనేజర్ రాజనర్సింలు ఖాతాదారులకు విజ్ఞప్తి చేస్తూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు కూడా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పుల్కల్ బ్రాంచ్ రైతులకు ఇస్తున్నటువంటి సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన మండల పరిధిలో గల రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజా నరసింహులు అసిస్టెంట్ మేనేజర్ కవిత గారు బ్రాంచ్ స్టాపు మురళీకృష్ణ ప్రశాంత్ బి మురళీకృష్ణ క్యాషియర్ ముఖిమ్ పిఎసిఎస్ సిబ్బంది మరియు పుల్కల్ గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్.



**సత్యమేవ జయతే- సంగారెడ్డి**సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం రుద్రారం గ్రామ బస్టాండ్ సమీపంలో భిక్షాటన చేసుకునే ఒక వృద్ధుడు నాలుగు రోజుల క్రితం ఎటువంటి స్పందన లేకుండా చూసిన స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు 108 అంబులెన్స్‌ను పిలిపించి వైద్యులను పంపారు. వైద్యులు అతను మృతిచెందినట్లు నిర్ధారించారు. ఆ వృద్ధుడికి సంబంధించిన బంధువులు ఎవరూ రాకపోవడంతో, %వీణ=% ఫౌండేషన్ తన సామాజిక బాధ్యతగా భావించి అన్ని ఏర్పాట్లు చేసి, అతనికి శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించింది.

## సంగారెడ్డికి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు రాక



01:01:25 బుధవారం నాడు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు 3:00 %ూవీ% గంటలకు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తున్నారు. కావున బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రావాలని బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ మ్యాకం విటల్ కోరారు. ప్రతి ఒక్కరూ మూడు గంటల వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని కోరార సాయంత్రం నాలుగు గంటలకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మీడియా సమావేశం లో పాల్గొంటారని తెలిపారు.

## భీమా కోరేగావ్ విజయ స్థంభానికి అభివందనం చేయడం ఒక సంప్రదాయం మాత్రమే కాదు, నిజమైన మా పోరాట వీరుల చరిత్రను, గౌరవిస్తూ భావితరాలకు తెలియజేయడం మా కర్తవ్యం కూడా.



**సత్యమేవ జయతే - ముంబై** మీరు మీ పరిపాలన ద్వారా భీమ్ ఆర్మీని ఆపడం ప్రజాస్వామ్య హక్కులను నేరుగా ఉల్లంఘించడమే. ఈ చట్టం రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి విరుద్ధం మాత్రమే కాదు, ప్రజల గొంతును అణిచివేసే ప్రయత్నం కూడా.అన్యాయం మరియు అణచివేతకు వ్యతిరేకంగా మా పోరాటం శాంతియుతంగా మరియు సైద్ధాంతికంగా ఉందని మేము స్పష్టం చేస్తున్నాము. భీమా కోరేగావ్ యొక్క విజయ స్తంభం అసమానత మరియు అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటానికి ప్రాతిపదికగా నిలిచే విలువలకు ప్రతీక.ప్రజాస్వామ్యంలో ఇలాంటి నియంతృత్వ ఆదేశాలను సహించబోమని మహారాష్ట్ర ప్రభుత్వం ను హెచ్చరిస్తున్నాం. ప్రజల మనోభావాలను గౌరవించి, ఈ అన్యాయమైన నిషేధాన్ని వెంటనే తొలగించండి.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.





సత్యమేవ జయతే- సదాశివపేట్ సదాశివపేటలోని డిసిసి బ్యాంకులో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంకు మేనేజర్ ప్రవళిక, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్, చల్మెడ కలాన్ పిఎసిఎస్ చైర్మన్ దుర్గయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## డీడీఎంఎస్‌లో వివిధ వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం.



**సత్యమేవ జయతే -ఉస్మానియా యూనివర్సిటీ**ఉస్మానియా యూనివర్సిటీ : దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవతరగతి అని వివరించారు.రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్‌ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు వచ్చే నెల 20వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6305895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.





**సత్యమేవ -జయతే**
**(అమ్మ నాన్న)**

అమ్మ 9 నెలలు మోస్తుంది, నాన్న 25 సంవత్సరాలు మోస్తాడు, ఇద్దరూ సమానమే, "నాన్న ఎందుకు వెనుక ఉన్నారో ఇప్పటికీ తెలియదు"

తల్లి జీతం లేకుండా కుటుంబాన్ని నడుపుతుంది, తండ్రి తన జీతం మొత్తం కుటుంబం కోసం ఖర్చు చేస్తాడు, ఇద్దరూ సమానంగా పని చేస్తారు, తండ్రి ఎందుకు వెనుకబడి ఉంటారో ఇప్పటికీ తెలియదు.

అమ్మ నీకు ఏది కావాలంటే అది వండి పెడుతుంది, నాన్న నీకు ఏది కావాలంటే అది కొంటాడు, వారి ప్రేమ సమానం, కానీ తల్లి ప్రేమను ఉన్నతంగా చూపిస్తారు. "నాన్న ఎందుకు వెనుక ఉన్నాడో తెలియదు"ఫోన్ మాట్లాడితే ముందుగా అమ్మతో మాట్లాడాలి, కష్టాల్లో ఉన్నప్పుడు అమ్మ అంటూ ఏడుస్తుంది.మీకు అవసరమైనప్పుడు మాత్రమే మీరు తండ్రిని గుర్తుంచుకుంటారు, కానీ ఇతర సమయాల్లో మీరు అతనిని గుర్తుపట్టలేరని ఎప్పుడూ చింతించలేదా? పిల్లల ప్రేమను పొందడంలో తండ్రులు ఎందుకు వెనుకడుగు వేస్తారో తెలియదు.గదిలో రంగురంగుల చీరలు ఉన్నాయి, చాలా చిన్నపిల్లల బట్టలు ఉన్నాయి, కానీ చాలా తక్కువ నాన్న బట్టలు, అతను తన స్వంత అవసరాలను పట్టించుకోడు, "నాన్న ఎందుకు వెనుకబడి ఉన్నారో ఇప్పటికీ తెలియదు"తల్లికి చాలా బంగారు ఆభరణాలు ఉన్నాయి, కానీ తండ్రికి పెళ్లి ఉంగరం మాత్రమే ఉంది. ఇప్పటికీ అమ్మ తక్కువ ఆభరణాల గురించి ఫిర్యాదు చేయవచ్చు మరియు నాన్న అలా చేయరు. నాన్న ఎందుకు "వెనకబడ్డాడో ఇంకా తెలియదు"నాన్న తన జీవితమంతా కుటుంబాన్ని పోషించడానికి చాలా కష్టపడతాడు, కానీ గుర్తింపు విషయానికి వస్తే, అతను ఎప్పుడూ ఎందుకు "వెనుకబడి ఉంటాడో" నాకు తెలియదునేను ఈ నెలలో కాలేజీ ట్యూషన్ చెల్లించాలి, పండుగకి నాకు చీర కొనివ్వాలి అని అమ్మ చెప్పింది, కానీ నాన్న ఎప్పుడూ కొత్త డ్రెస్ గురించి ఆలోచించరు. ఇద్దరికీ సమాన ప్రేమ ఉంది, "నాన్న ఎందుకు వెనుకబడి ఉన్నారో ఇప్పటికీ తెలియదు"తల్లిదండ్రులు వృద్ధులయ్యాక, పిల్లలు, అమ్మ కనీసం ఇంటిపనులు చూసుకోవడానికి ఉపయోగపడుతుంది, కానీ నాన్నకు పనికిరాడు.కుటుంబానికి వెన్నెముక అయినందున తండ్రి వెనుకబడి ఉన్నాడుమరియు మన వెన్నెముక మన శరీరం వెనుక ఉంది. కానీ అతని ద్వారా మనం ఒంటరిగా నిలబడగలం. బహుశా, "అందుకే అతను వెనుకడుగు వేస్తున్నాడేమో"%ా!!!!లి

**బట్టు మధుసూదన్ రాజ్ మధు వేదా**
**హెడ్ కానిస్టేబుల్ అమీన్పూర్ పిఎస్**

# పీజేపీ క్యాంపు లోనే జిల్లా కోర్టు సముదాయన్ని ఏర్పాటు చేయాలి

**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల** న్యాయవాదుల నిరసన దీక్షకు మద్దతుగాజోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ వి విభాగంఈరోజు జిల్లా కేంద్రం లోని న్యాయవాదులు చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా బిఆర్ఎస్వి విభాగం నాయకులు మాజ్,మాధవ్,మత్తాలి,కురువ వీరేష్,పూడూరు వీరేష్, దివాకర్, ఆయుష్, కార్తీక్, సాయి చందు, రామాంజనేయులు, నరేంద్ర మరియు విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున దీక్ష లో కూర్చొని నిరసన తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ...

జిల్లా కోర్టుకు పూడురు శివారు స్థలాన్ని కేటాయిస్తు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గద్వాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని అని అన్నారు.

అందరికీ అనుకూలమైనటువంటి స్థలం బిజెపి క్యాంపు లోనే ఉంది. అన్ని సౌకర్యాలు దృష్ట బిజెపి క్యాంపులో నీ స్థలం అన్వైనది అందరు కూడా ఆమోదయోగమైనది. కొంతమంది కుట్ర దారులు కుట్రపూరితంగా ఆలోచన చేస్తూ పట్టణానికి 12 %ఖవీ% దూరంలో గుట్టల్లో నిర్మించడానికి తలపెట్టడం శోచనీయం.

న్యాయవాదులకు గాని కక్షిదారులకు గాను ప్రజలకు గాను చాలా ఇబ్బంది కరం


అదేవిధంగా బీజేపీ క్యాంపులో అయితే అన్ని సముదాయాలు కూడా ఒక చోట ఉండటం వల్ల అందరూ కూడా అనుకూలంగా ఉంటుందని అన్నారు.

తక్షణమే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని జిల్లా నాయకులు స్వార్థాన్ని విడనాడి ప్రజలకు అనుకూలంగా వస్తే ప్రజలు కూడా ఆదరిస్తారని అని అన్నారు.

తక్షణమే జిల్లా కలెక్టర్ గారు ఉత్తర్వులు మార్చి బిజెపి క్యాంప్ లో నిర్మాణం ను చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆనాడు కెసిఆర్ గారు ప్రజలకు అనుకూలంగా ఉండడం కోసమే ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ ని ఎస్పీ కార్యాలయంను ఒకచోట నిర్మించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, న్యాయవాదులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లెందొడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పవన్, సంకపురం తిమ్మారెడ్డి మరియు ప్రజా ఫ్రంటు ప్రభాకరన్, ముని మౌర్య, రఫీ, టవర్ మాగబుల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





## మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ నిరోధానికి చట్టాలపై అవగాహన కల్పించాలి - అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,

## డాక్టర్ కెరీర్ ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి సారించాలి



**సత్యమేవ జయతే-సంగారెడ్డి, డిసెంబర్ 31:-** సంగారెడ్డి మెడికల్ విద్యార్థులకు స్నేహపూర్వక, రక్షణాత్మక వాతావరణం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఉన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాలల్లో ర్యాగింగ్ లాంటి సమస్యలను నియంత్రించేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, విధానాలపై చర్చ జరిపారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, వారి భవిష్యత్తు మెరుగుపరచడానికి సానుకూలమైన చర్యలను అమలు చేయడం ఎంతగానో అవసరమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఒక స్నేహపూర్వక, రక్షణాత్మక వాతావరణం కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించేందుకు సరైన వాతావరణం,ఉంటేనే వారు ర్యాగింగ్ లాంటి అనవసర సమస్యల నుండి దూరంగా ఉంటారని ఆయన అన్నారు.

మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌పై పర్యవేక్షణకు ప్రత్యేక విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కమిటీల ద్వారా విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించవచ్చు.కళాశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా ర్యాగింగ్ కేసులను సమయానికి గుర్తించి వాటిని నివారించవచ్చని తెలిపారు.

అధ్యాపకులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడం ద్వారా ర్యాగింగ్ నివారణకు బలమైన భద్రత కల్పించవచ్చని తెలిపారు.సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య తరగతుల సమయాల్లో వ్యత్యాసం కల్పించడం ద్వారా అనవసరమైన సంప్రదింపులు, సమావేశాలు తగ్గుతాయి.కళాశాలల్లో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలని కమిటీ సభ్యులకు ఆదేశించారు.ర్యాగింగ్ సమస్యలను జాగ్రత్తగా పర్యవేక్షించేందుకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

విద్యార్థులు తమ లక్ష్యాలను సాఫీగా చేరుకోవాలంటే చట్టాల అవగాహనతో పాటు వారికి ప్రోత్సాహం అవసరమని ఆయన అన్నారు.విద్యార్థులు ఎవరైనా మంచి డాక్టరుగా ఎదగాలంటే క్రమశిక్షణ, నిబద్ధత, దృఢమైన ఆత్మవిశ్వాసం అవసరం. ఈ లక్షణాలను విద్యార్థులు తమలో కలిగి ఉంటే, వారు తమ కెరీర్‌ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లగలరని ఆయన అన్నారు.ర్యాగింగ్ లేని కళాశాలలు భవిష్యత్తు సమాజానికి ఉత్తమమైన వ్యక్తులను అందిస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గీతామాధురి,అదనపు ఎస్పీ కే. సంజీవరావు,డిఆర్వో పద్మజారాణి, సభ్యులు కూన వేణు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలనీ ఏకసభ్య కమిషన్



ఎస్సి వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలనీ ఏకసభ్య కమిషన్

సత్యమేవ జయతే - మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ గారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి యమ్ ఆర్ పీస్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యమ్ ఆర్ పీస్ , యమ్ యస్ పీ , నాయకులు వినతి పత్రం అందచేయడం జరిగింది.ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

కొమ్ము చెన్నకేశవులు మాదిగఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులుతెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేల రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేశాము.ఈ రోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు ఎస్సి వర్గీకరణ మీద బహిరంగ విచారణకు వచ్చేసిన డాక్టర్ జస్టిస్ షామీమ్ అక్తర్ గారిని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో కలిసి తెలంగాణ రాష్టంలో %బాజ% వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలనీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ యమ్ యస్ పీ వపర్తి జిల్లా కన్వీనర్

గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్తమంద నరసింహా మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ యమ్ ఎస్ పీ వనపర్తి జిల్లా నాయకులు యమ్ ఆర్ పీ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కుట్ర తోనే బీఎస్పీ కార్యాలయం మీద దాడి

సత్యమేవ జయతే - హైదరాబాద్

-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్




**లక్డికపూల్ :- బీఎస్పీ కార్యాలయం** ఈ నెల 28 శనివారం నాడు బీఎస్పీ రాష్ట్ర కార్యాలయం మీద జరిగిన దాడి వెనుక రాజకీయ కుట్ర ఉందని, ఈ దుర్గటన వెనుక మనువాద పాలకుల కుట్ర, అధికార పార్టీ నాయకుల కుట్ర ఉన్నదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు. ఈ రోజు రాష్ట్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాష్ట్ర కో ఆర్డినేటర్ ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా లో బహుజన ఉద్యమం బలోపేతం బలోపేతం అవుతున్న సందర్భంలో కార్యకర్తలను ప్రజలను గందరగోళం కి గురి చేసే ప్రయత్నం ఇది అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం ని మార్చాబోతున్నారు. కేంద్ర హొమ్ శాఖ మంత్రి బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమాన పరిచారు అనే అంశాలను ప్రజల్లోకి తీసుకుపోతున్న సందర్భంలో ఓర్వలేక పార్టీ లో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. ఆందోళన లో పాల్గొన్నారు ఎవరూ కూడా పార్టీ కార్యకర్తలు కాదని అన్నారు. ఈ దుర్గటన ను కేంద్ర కమిటీ కి తెలియపరిచి జాతీయ అధ్యక్షురాలు మాయావతి గారి ఆదేశాల మేరకు వారి ఈ రోజు ఆ 40 మంది మీద సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఘటన మీద ఇద్దరు రాష్ట్ర కో ఆర్డినేటర్ లతో సెంట్రల్ కో ఆర్డినేటర్ రాం జీ గౌతమ్ కమిటీ వేశారని అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి లు అడ్వకేట్ నిషాని రామచంద్రం, గొల్ల శతీష్, అంతటి నాగన్న, జక్కుల వెంకట్ రాష్ట్ర కోశాధికారి నాయిని ప్రణయ్, అన్ని జిల్లాల ఇంచార్జ్ లు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు వస్తేనే పురోగతి: కేసీఆర్

**ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్న కేసీఆర్**

**2025లో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించిన కేసీఆర్**

**మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని వ్యాఖ్య**



కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. 2025 కొత్త ఏడాది సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ ప్రకటనను విడుదల చేశారు.

## ఒక్క సంవత్సరం కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైమన్



**సత్యమేవ జయతే-నారాయణఖేడ్** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అయినప్పటికీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైమన్ తెలిపారు. మంగళవారం మనూర్ మండలంలోని ఎల్గోయ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సైమన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారంలో కాంగ్రెస్ పరిపాలనలో దళితులు బడుగు బలహీన వర్గాలు ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని, రానున్న రోజులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, బడుగు బలహీనవర్గాల కోసం కష్టపడే నాయకుడు ఉన్నాడని అన్నారు, మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీనవర్గాల కోసం పని చేసే పార్టీ అని, ప్రతిపక్షం నాయకులు అప్పుడే ప్రజలకు రెచ్చగొడుతున్నారని, మా ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించమని తెలిపారు. ఇక ముందు ఇచ్చిన హామీలు అన్ని అమలు అయ్యే విధంగా మన ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. రైతుల కూడా త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ అవుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## బాపట్ల జిల్లా ప్రజలకు 2025 ఆంగ్లమాస నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ తుషార్ డ్యూటీ.




సత్యమేవ -జయతే బాపట్ల జిల్లా ప్రజలు యువకులు న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ఆకతాయిలు మద్యం సేవించి బైకు సైలెన్సు తీసివేసి ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈరోజు సాయంత్రం నుంచి ప్రతి స్టేషన్ నుంచి ఒక డ్రోన్ ఎగురుతాదని సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సత్యమేవ జయతే ఉమ్మడి వరంగల్ జిల్లా** నూతన సంవత్సరం 2025ను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అన్ని తరగతుల విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ఉండాలని, హనుమకొండ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో జిల్లాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో సంగారెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచింది.



**సత్యమేవ జయతే -జనగామ**జనగామ జిల్లాలో నిర్వహించిన 50వ జూనియర్ బాలుర కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలలో సంగారెడ్డి జట్టు ద్వితీయ స్థానం లొ నిలిచింది. క్రీడాకారులకు జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా అధ్యక్షులు ముక్తార్ జానీ, ఆర్గనైజ్ సెక్రటరీ శివయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కమిటీ సభ్యులు , సీనియర్ క్రీడాకారులు విఠల్ ,నారాయణ, సర్దార్,ఎల్లయ్య, నవీన్,గౌతమ్, నరసింహ గౌడ్, సంతోష్, సురేష్ , మరియు ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# కొన్ని తీపి జ్ఞాపకాలు, మరికొన్ని చేదు అనుభవాలు..

# గుర్తుంచుకోవాల్సిన విజయాలు, మరిచిపోలేని ఓటములు

మనిషి జీవితం షడ్రుచుల సమ్మేళనం అయినప్పుడు.. ఈ ఏడాది సంఘటనలు కూడా అలాగే ఉంటాయిగా. కొన్ని తీపి జ్ఞాపకాలు, మరికొన్ని చేదు అనుభవాలు.. గుర్తుంచుకోవాల్సిన విజయాలు, మరిచిపోలేని ఓటములు.. ప్రముఖుల అరెస్టులు, ఆటగాళ్ల రిటైర్మెంట్లు.. ఆధ్యాత్మిక సంబరాలు, అద్భుత విజయాలు.. దేశాన్ని కుదిపేసిన దారుణాలు, సమాజాన్ని ప్రభావితం చేసినవారి మరణాలు.. ఇలా అన్నింటినీ మరోసారి గుర్తు చేసుకుందాం...

%మనిషి జీవితం షడ్రుచుల సమ్మేళనం అయినప్పుడు.. ఈ ఏడాది సంఘటనలు కూడా అలాగే ఉంటాయిగా. కొన్ని తీపి జ్ఞాపకాలు, మరికొన్ని చేదు అనుభవాలు.. గుర్తుంచుకోవాల్సిన విజయాలు, మరిచిపోలేని ఓటములు.. ప్రముఖుల అరెస్టులు, ఆటగాళ్ల రిటైర్మెంట్లు.. ఆధ్యాత్మిక సంబరాలు, అద్భుత విజయాలు.. దేశాన్ని కుదిపేసిన దారుణాలు, సమాజాన్ని ప్రభావితం చేసినవారి మరణాలు.. ఇలా అన్నింటినీ మరోసారి గుర్తు చేసుకుందాం.. హిందువుల శతాబ్దాల కల నెరవేరిన ఏడాది ఇది. అయోధ్యానగరిలో భవ్య రామమందిరం రూపుదిద్దుకున్న అపురూపమైన ఏడాది ఇది. 2024కు ఒక గొప్ప ఆరంభాన్ని ఇచ్చింది బాలరాముని దర్శనం. జనవరి 22న రామ్ లల్లా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ప్రధాని మోదీ నాయకత్వం వహించారు. అతిరథ మహారథుల సమక్షంలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం కన్నులపండుగలా జరిగింది ఆనాడు. వజ్రతిలకంతో అపూర్వ ఆభరణాలతో కూడిన ఆ సుందర రూపాన్ని చూసేందుకు భక్త కోటి పోటెత్తింది. ఆ ప్రారంభోత్సవ వేడుకను.. వేలాది మంది ప్రత్యక్షంగా, కోట్లాది మంది పరోక్షంగా వీక్షించారు. 500 ఏళ్లుగా రామ మందిరం కోసం పోరాడుతున్న హిందువులకు మరపురాని జ్ఞాపకాలను అందించింది 2024..

ఇక ఈ ఏడాది అత్యంత ఉత్కంఠగా సాగింది మాత్రం 2024 సార్వత్రిక ఎన్నికలే. మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందా, లేదా కాంగ్రెస్ కూటమికి అధికారం దక్కుతుందా? పోటాపోటీగా సాగిన ఎన్నికల రణరంగంలో రికార్డ్ విజయాన్ని అందుకుంది బీజేపీ. 400 సీట్లే టార్గెట్‌గా బరిలో దిగినప్పటికీ.. 240 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. అయినా సరే.. మిత్రపక్షాల అండతో మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు మోదీ. ఈ విజయంతో జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును కూడా సమం చేశారు ప్రధాని మోదీ.

ఈసారి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రజల విలక్షణ తీర్పు కనిపించింది. ఒడిశాలో 25 ఏళ్ల సుదీర్ఘ పాలనకు బ్రేక్ పడింది. బీజేడీ నేత నవీన్ పట్నాయక్ పాలన నుంచి మార్పు కోరుకున్న ఒరియా ఓటర్లు.. బీజేపీకి అధికారం కట్టబెట్టారు. ఒడిశాకు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నవీన్ పట్నాయక్.. కంటబంజీ స్థానంలో బీజేపీ అభ్యర్థి లక్ష్మణ్ బాగ్ చేతిలో 16వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఒడిశాతో పాటే ఆంధ్రప్రదేశ్‌కూ ఎన్నికలు జరిగాయి. చరిత్ర చూడని విజయంతో టీడీపీ సారథ్యంలోని కూటమి అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఇక అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో.. అరుణాచల్ ప్రదేశ్‌ను తిరిగి దక్కించుకుంది బీజేపీ. సిక్కింలో క్రాంతి కారి మోర్చా పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది దేశం మొత్తం ఆసక్తిగా గమనించిన ఎన్నికలు జమ్ము అండ్ కశ్మీర్‌వే. ఆర్టికల్ 370 రద్దు తరువాత వచ్చిన ఎన్నికలు కావడంతో.. ప్రజలు ఎవరిని గెలిపిస్తారనే ఉత్కంఠ నెలకొంది. అయితే.. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తారుమారు చేస్తూ జమ్ము కశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమి గెలిచింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా గెలుపు అంచుల్లోకి వచ్చిన కాంగ్రెస్.. అనూహ్యంగా ఓడిపోయింది. ఇక మహారాష్ట్ర, జారండ్ ఎన్నికలు. మహారాష్ట్రలో గతంలో ఎన్నడూ చూడని విజయాన్ని సాధించింది మహాయుతి కూటమి. నవంబర్ 23న వచ్చిన ఫలితాల్లో 288 స్థానాలకు ఏకంగా 230 స్థానాల్లో విజయం సాధించింది. దాదాపు 48 ఏళ్లుగా మహారాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడే లేరు. ఇక జారండ్‌లో జేఎంఎం అధికారాన్ని నిలుపుకుంది. ఈ ఏడాది ఢిల్లీ రాజకీయాల్లో జరిగిన అనూహ్య మలుపుల గురించి కచ్చితంగా గుర్తుచేసుకోవాలి. మొదటగా చెప్పుకోవాల్సింది కేజ్రీవాల్ అరెస్ట్. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21న అరెస్టు చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. జైలులో ఉన్నంత కాలం సీఎం పదవిలోనే కొనసాగిన కేజ్రీవాల్.. బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత మాత్రం అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 15న జరిగిన బహిరంగ సభలో.. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అతిశిని ఢిల్లీ సీఎం కుర్చీపై కూర్చోబెట్టారు.

2024లో కేజ్రీవాల్‌తో పాటు కొంతమంది రాజకీయ ప్రముఖుల అరెస్టులు కూడా జరిగాయి. అందులో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది.. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అరెస్ట్ చేశారు. ఆగస్ట్ 26 వరకు ఆమెకు బెయిల్ రాలేదు. ఇక జనవరి 31న జారండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అక్రమ భూకబ్జా కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. ఆ సమయంలో చంపై సోరెన్‌ను జారండ్ సీఎంగా కూర్చోబెట్టారు. 150 రోజుల తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ సీఎంగా బాధ్యతలు తీసుకున్నారు హేమంత్ సోరెన్. భారత రాజకీయాల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సిన మరో సందర్భం.. ప్రియాంక గాంధీ వాద్రా రాజకీయ రంగ ప్రవేశం. పార్టీని వెనకుండి నడిపిస్తున్న ప్రియాంక.. తొలిసారి ఎన్నికల బరిలో నిలిచారు. రాహుల్‌గాంధీ రాజీనామా చేసిన వయనాడ్ పార్లమెంట్ స్థానానికి.. నవంబర్‌లో ఉప ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో రాహుల్ గాంధీ రికార్డును చెరిపేస్తూ.. ఏకంగా 6 లక్షలకు పైగా ఓట్లు సాధించారు. సమీప ప్రత్యర్థిపై 4 లక్షల 10వేల ఓట్ల తేడాతో గెలిచారు. దేశాన్ని కుదిపేసిన క్రైమ్ సంఘటనల గురించి కూడా చెప్పుకోవాలిక్కడ. కోల్‌కతాలో డాక్టర్ రేప్ అండ్ మర్డర్ కేసు.. యావత్ దేశాన్ని షాక్‌కు గురిచేసింది. కోల్‌కతా ఆర్జీకర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి అత్యంత కర్కశంగా హతమార్చారు. ఆగస్టు 9న జరిగిన జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసు.. మరో నిర్భయను తలపించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ డాక్టర్లు నిరసనకు దిగారు. బెంగాల్‌లో రోజుల తరబడి ఆందోళనలు చేపట్టారు డాక్టర్లు. ఆ దారుణాన్ని నిరసిస్తూ పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ కూడా నిరసనకు దిగారు. జూనియర్ డాక్టర్ అనుమానాస్పద మృతి కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుంది. ఈ కేసును ప్రస్తుతం సీబీఐ విచారణ జరుపుతోంది. ప్రధాన నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్ ఇంకా జైలులోనే ఉన్నారు. ఆర్జీకర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ఈమధ్య బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ ఘటన తరవాత దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది.. మలయాళ చిత్రపరిశ్రమలోని చీకటి బాగోతలే. కొంతమంది నటులు, దర్శకులు, నిర్మాతల చీకటి కోణాలను జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ బయటపెట్టింది. యాక్టర్స్ సిద్ధిఖీ, ముకేష్, జయసూర్య, మణియన్‌పిల్ల రాజు, ఇడవెల బాబు వంటి సినీ పెద్దలు చిత్రపరిశ్రమలోని నటీమణులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. నిజానికి రెండేళ్ల క్రితమే వెలుగు చూడాల్సిన ఈ నివేదిక.. కోర్టు కేసులతో వాయిదా పడుతూ వచ్చింది. చివరికి హైకోర్టు కలగజేసుకోవడంతో.. కేరళ ప్రభుత్వం ఆ రిపోర్టును బయట పెట్టక తప్పలేదు. ఈ పరిణామాలతో మలయాళ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సైతం రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఇక ముంబైలో అక్టోబర్ 12న జరిగిన మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ మర్డర్ కూడా సంచలనం సృష్టించింది. ఈ హత్యతో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ దారుణాలు మరోసారి తెరపైకి వచ్చాయి. సల్మాన్ ఖాన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సిద్ధిఖీని హత్య చేయడం ద్వారా పరోక్షంగా సల్మాన్‌ఖాన్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలు పంపింది. గుజరాత్ జైల్లో ఉన్న బిష్ణోయ్ జైలు నుంచే తన కార్యకలాపాలను సాగిస్తున్నారు. విదేశాల్లో ఉన్న అన్మోల్ బిష్ణోయ్.. బాబా సిద్ధిఖీ హత్యకు ప్లాన్ చేశారు. 2023 మేలో మొదలైన మణిపూర్‌లో అల్లర్లు ఈ ఏడాది కూడా ఆగలేదు. రెండు తెగల మధ్య ప్రారంభమైన అల్లర్లు మిలిటెంట్లు, ప్రత్యేక బలగాలకు మధ్య పోరాటంగా మారాయి. నవంబర్




14న మైతీ తెగకు చెందిన ఇద్దరు పిల్లలు, ఓ మహిళ సహా ఆరుగురి శవాలు నదిలో కనిపించడంతో మళ్లీ అల్లర్లు చెలరేగాయి. కుకీ తెగ వాళ్లే మహిళలు, పిల్లల్ని కిడ్నాప్ చేసి హత్య చేశారనే అనుమానాలున్నాయి. సరిగ్గా రెండు రోజుల తరువాత.. నవంబర్ 16న ఏకంగా సీఎం బీరేన్ సింగ్ వ్యక్తిగత నివాసానికి నిప్పు అంటించే ప్రయత్నం కూడా జరిగింది. ఆ సమయంలో పోలీసులు రబ్బరు బుల్లెట్లు ప్రయోగించినా నిరసనకారులు వెనక్కు తగ్గలేదు. ఆరుగురు ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకుల ఇళ్లపై ఆందోళనకారులు దాడులకు దిగారు.

ఈ దేశం కోసం, దేశ ప్రజల కోసం, ప్రజల అభ్యున్నతి కోసం కృషిచేసిన మేటిఘనులు కన్నుమూసిన ఏడాది ఇది. వారిలో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది సర్ రతన్ టాటా గురించి. పుట్టుక పార్సీ అయినా పదహారణాల భారతీయుడు. నిఖార్సైన దేశభక్తుడు. స్కూల్ పుస్తకాల్లో కచ్చితంగా ఉండాల్సిన ఓ పాఠ్యాంశం. ఈ దేశంలో ఎంతోమంది వ్యాపారవేత్తలు ఉన్నా, ప్రపంచ కుబేరుల జాబితాలో బోలెడు మంది ఉన్నా.. రతన్ టాటా లాంటి వాళ్లు మాత్రం ఒక్కరే ఉంటారు. భారతదేశ ప్రజలు సగర్వంగా చెప్పుకోదగిన పారిశ్రామికవేత్తల్లో ఒకరైన పద్మవిభూషణ్ రతన్ టాటా.. అక్టోబర్ 9న అనారోగ్యంతో కన్నుమూశారు. పేరుకి వ్యాపారవేత్త అయినా.. అంతకు మించిన మానవతావాదిగా పేరు సంపాదించుకున్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తీరుకు నిలువెత్తు నిదర్శనం అనే ఘనత దక్కించుకున్నారు రతన్‌టాటా. సీతారాం ఏచూరి. మూడుసార్లు సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సీతారాం ఏచూరి అనారోగ్యంతో సెప్టెంబర్ 12న కన్నుమూశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారం ఏచూరి.. పుచ్చలపల్లి సుందరయ్యకు శిష్యుడు. సీతారాం ఏచూరి 12 ఏళ్లు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 1975లో సీపీఎంలో చేరిన సీతారాం ఏచూరి.. 1977లో జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన సమయంలో జైలుకు కూడా వెళ్లారు. %ఖాఖీ×% నిర్మాణంలో ఏచూరి కీలకంగా పనిచేశారు. 1992 నుంచి పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2015 నుంచి సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. చనిపోయే వరకు కూడా ఆయన ఈ పదవిలోనే కొనసాగారు. 2004, 2023 ఇండియా కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు సీతారాం ఏచూరి. ఇక భారతదేశాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయటపడేసిన ఘనుడు.. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్. డిసెంబర్ 26న తుదిశ్వాస విడిచారు. 1991లో భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు.. దేశ ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఒకప్పుడు రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గానూ పనిచేసిన అనుభవం ఉంది. అందుకే, రాజకీయాలతో సంబంధమే లేని ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను.. అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు సెలెక్ట్ చేసుకున్నారు. ఈ ఇద్దరి సారథ్యంలోనే దేశ ఆర్థిక పరిస్థితి మళ్లీ గాడిన పడింది. ఆ తరువాత దేశ ప్రధానిగా దశాబ్ద కాలం పాటు పాలించారు. ఆ పదేళ్ల పాలనలో దేశం ఆర్థికంగా పరుగులు పెట్టింది. జీడీపీ కొత్త రికార్డులు సృష్టించింది. పేదవాడు సగర్వంగా జీవించేలా కీలకమైన పథకాలను ప్రవేశపెట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, ఆధార్, సెజ్ యాక్ట్.. ఇలా ఎన్నో పథకాలు తీసుకొచ్చి సరికొత్త సంస్కరణలు అమలుచేశారు. మన్మోహన్ సింగ్‌కు డిసెంబర్ 28న అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. తబలా మాస్ట్రో జాకీర్ హుస్సేన్ మరణం.. సంగీత ప్రియులకు తీరని లోటు మిగిల్చింది. డిసెంబర్ 15న.. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో తుదిశ్వాస విడిచారు. సంగీత ప్రపంచంలో అత్యున్నత పురస్కారంగా భావించే గ్రామీ అవార్డులను నాలుగు సార్లు అందుకున్న విద్వాంసుడు.. జాకీర్ హుస్సేన్. ఏడేళ్ల వయసు నుంచే తన తండ్రి వద్ద తబలా వాయించడంలో మెళకువలు నేర్చుకున్న జాకీర్.. విశ్వవేదికలపై తన మ్యూజిక్ మ్యాజిక్‌ను ప్రదర్శించారు. దాదాపు ఆరు దశాబ్దాల పాటు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై సంగీత కచేరీలు చేసి అభిమానులను అలరించారు. ఇక కళాత్మక చిత్రాల దర్శకుడు.. అచ్చమైన హైదరాబాదీ.. శ్యామ్ బెనగల్ కన్నుమూశారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న బెనగళ్ డిసెంబర్ 23న చనిపోయారు. హైదరాబాద్‌లోనే చదువుకున్న శ్యామ్ బెనగల్.. ఓ యాడ్ ఏజెన్సీలో పనిచేసి.. ఆ తరువాత 'అంకుర్' సినిమాతో సినీరంగంలోకి ప్రవేశించారు. తొలి సినిమాతోనే అద్భుతమైన గుర్తింపును దక్కించుకున్న శ్యామ్ బెనగల్ ఇక వెనుతిరిగి చూసుకోలేదు. ఆయన ప్రతిభ చూసి నేషనల్ అవార్డులు, ఇంటర్నేషనల్ అవార్డులే వెతుక్కుంటూ వచ్చాయి. 'అమరావతి కథలు'ను తెరపైకి తీసుకొచ్చింది కూడా శ్యామ్ బెనగలే. ఇదే సందర్భంలో వయనాడ్ విలయాన్ని కూడా గుర్తుచేసుకోవాలి. కేరళలోని వయనాడ్ జిల్లాలో మారుమూల గ్రామాలపై కొండచరియలు విరిగిపడడంతో.. ఏకంగా 231 మంది సజీవ సమాధి అయ్యారు. దాదాపు 120 మంది జాడ ఇప్పటికీ తెలియలేదు. ఈ విలయానికి వేలమంది సర్వస్వం కోల్పోయారు.

ఇందాక పొలిటికల్ అరెస్టుల గురించి మాట్లాడుకున్నాం. ఇప్పుడు సినీ ఇండస్ట్రీలోని అరెస్టుల గురించి మాట్లాడుకుందాం. అభిమానిని హత్య చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో కన్నడ స్టార్ దర్శన్‌ను అరెస్ట్ చేశారు. రేణుకాస్వామిని అత్యంత పాశవికంగా హింసించి, హతమార్చినట్లు కర్నాటక పోలీసులు ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. ఇదే కర్నాటకలో.. వందల మందిపై అత్యాచారాలు చేసి.. వాటిని వీడియోలు తీసినట్టు ఆరోపణలు ఎదుర్కొన్న మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను సైతం అరెస్ట్ చేశారు. ఆయనకు బెయిల్ ఇవ్వడానికి కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రజ్వల్ తీసిన వీడియోలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా ఇది సెన్సేషన్ సృష్టించింది.

పెళ్లి అంటే ఇదీ అని కొన్ని తరాల వరకు గుర్తుంచుకునేలా జరిగింది అంబానీ ఇంట పెళ్లి. ఏడు నెలల ముందు నుంచే మొదలైన అనంత్ అంబానీ వివాహ వేడుకలను యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనించింది. ఈ పెళ్లి కోసం ఏకంగా వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు చెబుతారు విశ్లేషకులు. అనంత్-రాధిక మర్చంట్ వివాహ వేడుకకు సుమారు 1200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉండొచ్చని బ్రిటిష్ మీడియా 'డైలీ మెయిల్' ఓ కథనాన్ని ఇచ్చింది.

భారతదేశం సాధించిన గొప్ప విజయాల గురించి చెప్పుకుందాం ఇప్పుడు. 2024లోనూ సత్తా చాటింది ఇస్రో. అసలు ఈ ఏడాది మొదలవుతూనే జయభేరి మోగించింది. జనవరి 1న.. బ్లాక్ హోల్స్, ఎక్స్ రేస్‌పై శోధనకు పొలారీమీటర్ శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం ముగిసిన వారంలోపే.. సూర్యునిపై పరిశోధనలకు ఆదిత్య ఎల్%-%1ను కక్ష్యలోకి చేర్చింది. లేటెస్ట్‌గా స్పేస్ డాకింగ్ టెక్నాలజీని విజయవంతంగా సాధించింది చూపించింది ఇస్రో. ఈ ప్రయోగం ద్వారా స్పేస్ క్రాఫ్ట్ డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీని పరీక్షించింది. అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేయడం, విడదీయడం అనే టెక్నాలజీ భారత్‌కు కూడా సాధ్యం అని ప్రపంచానికి చాటింది ఇస్రో. డిసెంబర్ 30 రాత్రి 10:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించిన %ూూఎ-జ%60 ప్రయోగం ఈ మైలురాయిని సాధించింది. తాజా ప్రయోగంతో ఇలాంటి సాంకేతికతను కలిగిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. ఇక స్పోర్ట్స్ విషయానికొద్దాం. 11 ఏళ్ల కరువు తీరిపోయేలా టీ-20 వరల్డ్‌కప్‌ను సాధించింది టీమ్‌ఇండియా. జూన్ 29న దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తిరుగులేని విజయాన్ని సాధించంది. 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకున్న భారత్.. మరో ఘనత కోసం 11 ఏళ్లు నిరీక్షించాల్సి వచ్చింది. ఆ తరువాత.. టీ-20లకు వీడ్కోలు చెబుతూ జూన్ 15 విరాట్ కోహ్లీ, జూన్ 20న రోహిత్ శర్మ, జూన్ 30న రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ప్రకటించారు. ఇక ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్టు తరువాత.. అనూహ్య నిర్ణయం ప్రకటించారు రవిచంద్రన్ అశ్విన్. అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు చెబుతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయం.. క్రికెట్ ప్రేమికులను ఆశ్చర్యపరిచింది. ఇక ఏడాది ఐపీఎల్ టైటిల్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు గెలుచుకుంది. లీగ్ ఫైనల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తలపడిన %ఖఖ=%.. మూడవసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. గుకేశ్ దొమ్మరాజు. ది వరల్డ్ చెస్ ఛాంపియన్. 2012 తరువాత భారత్‌కు ప్రపంచ చెస్ ఛాంపియన్ ట్రోఫీని అందించిన ఘనుడు.. తెలుగు కుటుంబానికి చెందిన గుకేశ్ దొమ్మరాజు. అంతేకాదు.. 18 ఏళ్ల వయసుకే ప్రపంచ చెస్ ఛాంపియన్ అయిన అతిపిన్న వయస్కుడిగా రికార్డ్ సృష్టించారు. విశ్వనాథన్ ఆనంద్ తరువాత.. వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను సాధించిన రెండో భారత ఆటగాడిగానూ రికార్డ్ క్రియేట్ చేశారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఈసారి 6 పతకాలు సాధించింది. జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా సిల్వర్ మెడల్ గెలిచారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ కాంస్యం సాధించగా, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం సాధించారు మనుభాకర్. పురుషుల 50 మీటర్ల రైఫిల్ ఈవెంట్‌లో స్వప్నిల్ కుసాలే కాంస్యం, భారత హాకీ జట్టు కాంస్యం, 57 కేజీల ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో అమన్ కాంస్యం గెలిచారు. టోక్యోలో జరిగిన పారాఒలింపిక్స్‌లో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలతో కలిపి మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది భారత్. గెలిచింది తక్కువే అయినా.. గతం కంటే ఘనంగా పతకాలు సాధించింది ఇండియా..

# మన దేశం నుంచి భారీగా పెరిగిన అరటి ఎగుమతులు..

# ఎక్కువ ప్రయోజనం పొందిన ఆ రాష్ట్ర రైతులు

మన దేశం నుంచి భారీగా పెరిగిన అరటి ఎగుమతులు.. ఎక్కువ ప్రయోజనం పొందిన ఆ రాష్ట్ర రైతులు మన దేశంలో అరటి పంటకు ప్రముఖ స్థానం కూడా ఉంది. కొన్ని ప్రాంతాల్లో అరటిని అంతర పంటగా వేస్తారు. అరటిచెట్లను పశ్చిమ పసిఫిక్, దక్షిణ ఆసియా దేశాల్లో భారత దేశంతో సహా సాగు చేస్తారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా అరటి ఎగుమతులు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అరటి ప్రాసెసింగ్‌లో పాల్గొనే రైతులకు కూడా ఎక్స్‌పోజర్ అవకాశాలు కల్పిస్తుస్తోంది.

%హిందూ సంప్రదాయంలో అరటి పండుకు ప్రముఖ స్థానం. పూజలో, శుభకార్యాలలో మాత్రమే కాదు పండ్లలో తక్కువ ధరకు దొరికే పండు కూడా.. ఈ అరటిపండులో పోషకాలు మెండు. అజీర్తి ని, మలబద్ధకాన్ని పోగొట్టి, శరీరానికి మేలు చేస్తుంది. అరటి పండ్లను పిల్లలు పెద్దలు కూడా ఇష్టంగా తింటారు. అరటి పండు సీజన్ లో సంబంధం లేకుండా ఏడాదిలో 365 రోజుల్లో విరివిగా లభిస్తూ ఉంటుంది. అంతేకాదు అరటి పండు ధర మిగతా పండ్లతో పోలిస్తే తక్కువే. దీనిని తినడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఎన్నో పోషకాలు ఆరోగ్య ప్రయోజనాలున్న అరటిపండును తప్పకుండా తినే ఆహారంలో భాగంగా రోజుకి ఒకటి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశం గత దశాబ్దంలో అరటిపండ్ల ఎగుమతులు పదిరెట్లు పెరిగాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఎగుమతి గణాంకాలను, భవిష్యత్తు అంచనాలపై ఇటీవలి నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా రైతు-కేంద్రీకృత దృష్టికి అనుగుణంగా ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అరటి సాగుని ప్రోత్సహిస్తున్నారు. డిమాండ్ అండ్ సప్లై అనే సూత్రాన్ని అనుసరిస్తూ .. మార్కెట్ డిమాండ్‌లకు అనుగుణంగా అధిక-నాణ్యత గల అరటిని పండించడానికి ప్రోత్సాహకాలుగా ఆడిస్తోంది యోగి సర్కార్. దీంతో రాష్ట్రంలో అరటి పండించే రైతులకు ఇది గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. యుపిలోని పూర్వాంచల్,



అవధ్ ప్రాంతాలలో, ఖుషినగర్, డియోరియా, గోరఖ్‌పూర్, మహరాజ్‌గంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, అయోధ్య, అంబేద్కర్ నగర్, అమేథీ, బారాబంకి వంటి జిల్లాల్లో అరటి సాగుని విస్తృతంగా చేపట్టారు. గత దశాబ్దంన్నర కాలంలో అరటి సాగు విస్తీర్ణం క్రమంగా పెరిగింది. దీనికి కారణం.. అరటిలో మేలైన రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు వ్యవసాయంలో అధునిక పద్ధతులను అవలంబించడం వల్ల అరటి దిగుబడి, నాణ్యత మెరుగుపడింది. ఇన్ని జాగ్రత్తలు తీసుకుని అరటిని సాగు చేయడం వలన రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనే కాదు దేశంలో బీహార్, పంజాబ్, ఢిల్లీ, జమ్మూ వంటి రాష్ట్రాలతో పాటు నేపాల్‌లో కూడా యూపీలో పండిస్తున్న అరటిపండ్లకు అధిక డిమాండ్ ఉంది. అరటి సాగు కోసం యోగి సర్కార్ హెక్టారుకు సుమారు రూ.38,000 సబ్సిడీని అందిస్తుంది. అంతేకాదు అరటిపండ్లతో పండ్ల ఆధారిత వస్తువులతో పాటు, అరటి ఆకులు, కాండం, పీచు, వంటి వాటితో రకరకాల ఉత్పత్తులను తయారు చేయడానికి.. అరటిని ప్రాసెస్ చేయడానికి రైతులకు శిక్షణ ఇస్తున్నారు. అరటి ప్రాసెసింగ్‌లో పాల్గొనే రైతులకు కూడా ఎక్స్‌పోజర్ అవకాశాలు కల్పిస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల కొన్ని నెలల క్రితం నోయిడాలో జరిగిన ట్రేడ్ షోలో ఖుషీనగర్‌కు చెందిన కొంతమంది రైతులు పాల్గొన్నారు. భారతదేశంలోని అరటి రైతులకు అధిక ప్రయోజనాలను అందించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముంబైలో విక్రేత-కొనుగోలుదారుల సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపాదించింది. అదనంగా అరటిపండ్లును ప్రపంచంలోని ఇతర దేశాల వారు ఇతర ప్రాంతాల వారు దిగుమతి చేసుకోవడానికి ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు. అరటి పండ్లు నిల్వ ఉండే సామర్థ్యాన్ని గుర్తించి వాటిని సముద్ర మార్గాల ద్వారా తక్కువ ఖర్చుతో ఎగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టింది.

# 2025లో తులం బంగారంపై రూ.10 వేలకుపైగా పెరగనుందా?




ల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది పిటిఐతో మాట్లాడుతూ.. 2025లో బంగారంపై ఔట్‌లుక్ సానుకూలంగానే ఉంది. అయితే, 2024తో పోలిస్తే వృద్ధి వేగం నెమ్మదిగా ఉండవచ్చు. దేశీయంగా బంగారం ధరలు..పెట్టుబడిదారులు 2025 సంవత్సరంలో బంగారంపై పెట్టుబడిపై బంపర్ రాబడిని పొందవచ్చు. ప్రపంచ ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితి మధ్య కొత్త సంవత్సరంలో బంగారం 10 గ్రాములకు రూ. 90,000 ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని తాకవచ్చు. కమోడిటీ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం ధరల పెరుగుదల 2024లో మాదిరిగానే 2025లో కూడా కొనసాగవచ్చు. ప్రపంచ ఉద్రిక్తత, సెంట్రల్ బ్యాంకుల నిరంతర బంగారం కొనుగోళ్ల కారణంగా కొత్త చారిత్రక గరిష్టాలను తాకవచ్చు.బులియన్ మార్కెట్‌లో ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర రూ.79,350 వద్ద ట్రేడవుతోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.76,600 వద్ద ట్రేడవుతోంది. 2024 సంవత్సరం బంగారం పెట్టుబడిదారులకు ఉత్తమమైనది. దేశీయ మార్కెట్‌లో బంగారం 30 శాతం రాబడిని ఇచ్చింది. అక్టోబరు 30, 2024న, బంగారం ధరలు రూ.82,400 వద్ద ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. %ఙు×% నివేదిక ప్రకారం.. సురక్షితమైన పెట్టుబడిగా బంగారం ధర 2025 కొత్త సంవత్సరంలో 10 గ్రాములకు రూ.85,000 వరకు పెరగవచ్చు.

ఇది పాత రికార్డును బద్దలు కొట్టింది. గ్లోబల్ టెన్షన్, ప్రపంచ ఆర్థిక అనిశ్చితి మధ్య, దేశీయ మార్కెట్లో బంగారం ధరలు రూ. 90,000 స్థాయికి కూడా చేరుకోవచ్చు.ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది పిటిఐతో మాట్లాడుతూ.. 2025లో బంగారంపై ఔట్‌లుక్ సానుకూలంగానే ఉంది. అయితే, 2024తో పోలిస్తే వృద్ధి వేగం నెమ్మదిగా ఉండవచ్చు. దేశీయంగా బంగారం ధరలు రూ. 85,000కు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నామని, అయితే బెస్ట్ సందర్భంలో బంగారం రూ.90,000 స్థాయికి చేరుకోవచ్చని ఆయన అన్నారు. వెండి ధరలు స్వల్పంగా రూ. 1.1 లక్షలకు లేదా రూ. 1.25 లక్షలకు చేరుకోవచ్చు. వడ్డీ రేటు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే తక్కువ వడ్డీ రేట్లు డాలర్‌ను బలహీనపరుస్తాయి. ఇది బంగారం ధరలను పెంచుతుంది.డిసెంబరు నెలలో కూడా బంగారంపై బలమైన పెట్టుబడులు వచ్చాయని, ఇది పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో బంగారానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోందని కామా జ్యువెలరీ ఎండి కొలిన్ షా అన్నారు. ఇది గోల్డ్ ఇటిఎఫ్‌లో పెట్టుబడి నుండి కూడా మద్దతు పొందుతోంది. పెట్టుబడులకు బంగారానికి డిమాండ్ బలంగా ఉంటుందని ఆయన అన్నారు. దీర్ఘకాలంలో బంగారం ఔన్సుకు 3000 వరకు ఉంటుంది.

## వ్యాపారం

# తగ్గేదేలే అంటున్న ఐపీవో మార్కెట్.. ఈ ఏడాది 11.2 బిలియన్ల డాలర్ల సేకరణ.!




స్టాక్ మార్కెట్ లో ఐపీవోలు ఈ ఏడాది రికార్డులను నెలకొల్పాయి. అనేక కంపెనీలో లిస్టింగ్ అవ్వడంతో పాటు ఇన్వెస్టర్లకు అధిక లాభాలను తీసుకువచ్చాయి. మన దేశంలో స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. దీర్ఘకాలంలో అత్యధిక లాభాలను తీసుకువచ్చే స్టాక్ లలో పెట్టుబడులు పెట్టడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది వివిధ కంపెనీలు ఐపీవో రావడంతో మార్కెట్ 11.2 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. గతేడాది జరిగిన మార్కెట్ ను దాటి రికార్డుల దిశగా పరుగులు తీసింది.

ఒక కంపెనీ తన షేర్లను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) విధానంలో ప్రజలకు విక్రయిస్తుంది. దీని కోసం స్టాక్ మార్కెట్ కు వస్తుంది. ఇలా చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు (సెబి) అనుమతి అవసరం. ఉత్పత్తిని పెంచుకోవడం, నష్టాలను పూడ్చుకోవడం, వ్యాపారాన్ని విస్తరించడం కోసం అవసరమన మూలధనాన్ని ఐపీవో ద్వారా సేకరించుకుంటున్నాయి. ఇలా ఈ ఏడాది వివిధ కంపెనీల ద్వారా ఐపీవో మార్కెట్ 11.2 మిలియన్ డాలర్లకు చేరుకుంది. 2023లో ఇది కేవలం 5.5 బిలియన్ డాలర్లగా ఉంది. రిటైల్ భాగస్వామ్యం పెరగడం, దేశీయ ప్రవాహాల కారణంగా ఇది సాధ్యమైంది. స్టాక్ మార్కెట్ పై ప్రజలకు పెరుగుతున్న అవగాహనకు కూడా ఇది నిదర్శనంగా నిలిచింది. వచ్చే ఏడాది మరింత స్థిరంగా మార్కెట్ పరుగులు తీస్తుందనడానికి నిదర్శనంగా నిలిచింది.ఈ ఏడాది అనేక ప్రముఖ కంపెనీలు ఐపీవోకు రావడం మార్కెట్ విపరీతంగా పెరగడానికి ప్రధాన కారణం. వాటిలో హ్యుందాయ్ మ్హెటార్స్ రికార్డు నెలకొల్పింది. అత్యధికంగా ఇన్వెస్టర్ల నుంచి రూ.27,870 కోట్లు (3.3 బిలియన్ డాలర్లు) సమీకరించింది. ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ కంపెనీ స్విగ్గీ కూడా రూ.11,327 కోట్ల (1.3 బిలియన్ డాలర్లు) విలువైన షేర్లతో తన ప్రైమరీ ఆఫర్ ను విడుదల చేసింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ (ఎన్టీపీసీ) మూడో అతి పెద్ద ఐపీవోగా నిలిచింది. ఈ కంపెనీ రూ.10 వేల కోట్ల (1.2 బిలియన్ డాలర్లు)ను సమకూర్చుకుంది. తర్వాత స్థానంలో బజాజ్ ఫైనాన్స్ నిలిచింది. ఈ కంపెనీ రూ.6560 కోట్ల (0.8 బిలియన్ డాలర్లను) సేకరించింది.ఇతర ఆసియా %-% పసిఫిక్ (ఏపీఏసీ ) దేశాలలో కూడా ఐపీవో మార్కెట్ గణనీయంగా పెరిగింది. దీనిలో జపాన్ 275.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఈ ఏడాది 69 ఐపీవోలు 12.6 బిలియన్ డాలర్లను ఆర్జించాయి. మలేషియా 145.9 శాతం పెరుగుదలను చవిచూసింది. ఈ దేశంలో 36 ఐపీవోలు 1.1 బిలియన్ డాలర్లను సేకరించాయి. అయితే చైనా మాత్రం ఈ విషయంలో క్షీణతను చూసింది. 64 ఐపీవోల ద్వారా కేవలం 5.2 బిలియన్ డాలర్లను మాత్రమే సేకరించింది. ఏపీఏసీ రిజియన్ లో మన దేశం టాప్ లో నిలిచింది. మొత్తం 604 ఐపీవోల ద్వారా 33.9 బిలియన్ డాలర్ల సేకరించింది.

## క్రీడలు

# టీమిండియా వద్దంది.. ఐపీఎల్ ఛీ కొట్టింది.. కట్‌చేస్తే.. హ్యాట్రిక్ సెంచరీలతో చెలరేగిన భారత క్రికెటర్



విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక జట్టు అద్భుత ప్రదర్శన కొనసాగిస్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి గ్రూప్-సి పాయింట్ల పట్టికలో కర్ణాటక అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు హైదరాబాద్‌తో మ్యాచ్‌లోనూ కర్ణాటక 300కి పైగా పరుగులు చేసి విజయం సాధించాలని ఆశిస్తోంది.విజయ్ హజారే టోర్నీలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ జోరు కొనసాగుతోంది. పంజాబ్, అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన మయాంక్ ఇప్పుడు మూడో సెంచరీని నమోదు చేశాడు. హైదరాబాద్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఓపెనర్‌గా మైదానంలోకి వచ్చిన మయాంక్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించాడు.ఆరంభం నుంచే తన భీకర బ్యాటింగ్‌తో దృష్టిని ఆకర్షించిన వెటరన్ ఆటగాడు 112 బంతుల్లో 2 సిక్సర్లు, 15 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. దీంతో ప్రస్తుత విజయ్ హజారే టోర్నీలో వరుసగా మూడు సెంచరీలు బాదిన హీరో అయ్యాడు.అంతకుముందు పంజాబ్‌పై 127 బంతుల్లో 139 పరుగులు చేశాడు. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేశాడు. ఇప్పుడు మూరంకి కూడా హైదరాబాద్ పై టోటల్ కలెక్ట్ చేసింది.

ఈ మ్యాచ్‌లో స్మరన్ మయాంక్ అగర్వాల్‌కు మంచి సహకారం అందించి 75 బంతుల్లో 5 సిక్సర్లు, 3 ఫోర్లతో 83 పరుగులు చేశాడు. ఈ అద్భుత బ్యాటింగ్‌తో కర్ణాటక జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 320 పరుగులు చేసింది. దీంతో హైదరాబాద్ జట్టు 321 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.హైదరాబాద్ ప్లేయింగ్ 11: తన్మయ్ అగర్వాల్, తిలక్ వర్మ (కెప్టెన్), కొడిమెల హిమతేజ, ఆరావళి అవనీష్ (వికెట్ కీపర్), కె నితేష్ రెడ్డి, తనయ్ త్యాగరాజన్, రోహిత్ రాయుడు, ఎల్గాని వరుణ్ మిలి గౌడ్, చామ వింద్, మహ్మద్ ముదాస్సర్, అనికేత్ రెడ్డి.కర్ణాటక ప్లేయింగ్ 11: మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), కృష్ణన్ శ్రీజిత్ (వికెట్ కీపర్), అభినవ్ మనోహర్, నికిన్ జోస్, స్మరణ్ రవిచంద్రన్, శ్రేయాస్ గోపాల్, అనీష్ కెవి, అభిలాష్ శెట్టి, ప్రవీణ్ దూబే, వాసుకి కౌశిక్, విద్యాధర్ పాటిల్.

# ఇంగ్లాండ్‌తో వన్డేలు, టీ20లు.. ఆ ముగ్గురు సీనియర్ ప్లేయర్లు ఔట్..



ప్రస్తుతం టీమిండియా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌లో బిజీగా ఉంది. ఈ సిరీస్‌లో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రదర్శన అందర్నీ నిరాశపరిచింది. దీంతో వీరిద్దరినీ జట్టు నుంచి తప్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. జనవరిలో ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో రోహిత్, విరాట్, బుమ్రాలు రెస్ట్ తీసుకోనున్నట్లు తెలుస్తుంది.బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బిజీగా ఉన్న టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. మెల్‌బోర్న్ టెస్టు ఓటమితో ఈ సిరీస్‌లో టీమిండియా వెనుకబడింది. ఈ సిరీస్‌లో స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రదర్శన అందర్నీ నిరాశపరిచింది. దీంతో వీరిద్దరినీ జట్టు నుంచి తప్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇంత పేలవమైన ఫామ్ మధ్య ఈ స్టార్ ప్లేయర్స్ఆస్ట్రేలియా నుండి తిరిగి వచ్చిన తర్వాత సెలవుపై వెళతారని ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడరని ప్రచారం జరుగుతుంది. వీరిద్దరితో పాటు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కూడా ఈ సిరీస్ నుండి విరామం తీసుకోనున్నాడు.

మెల్‌బోర్న్ టెస్టులో టీమిండియా ఘోర పరాజయం పాలైన తర్వాత ఫిబ్రవరిలో ఇంగ్లండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లో కెప్టెన్ రోహిత్, విరాట్, బుమ్రా ఆడబోరని మీడియా కథనాలు వస్తున్నాయి. వర్క్‌లోడ్ దృష్ట్యా మేనేజ్‌మెంట్ ఈ ముగ్గురు ఆటగాళ్లు ఈ సిరీస్ నుండి విరామం తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ముగ్గురు ఆటగాళ్లు జనవరి 3 నుండి సిడ్నీలో ప్రారంభమయ్యే టెస్ట్ మ్యాచ్ తర్వాత వచ్చే ఒక నెల పాటు సెలవులో ఉంటారు. ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ నుండి నేరుగా తిరిగి వస్తారు.ఇంగ్లండ్ జట్టు జనవరిలో భారత పర్యటనకు వస్తోంది. జనవరి 22 నుండి ప్రారంభమయ్యే రెండు జట్ల మధ్య మొదటి 5 %ు%20 మ్యాచ్‌ల సిరీస్ ఉంటుంది. దీని తర్వాత ఫిబ్రవరి 6 నుంచి 3 వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. విరాట్, రోహిత్‌లు ఇప్పటికే టీ20 ఇంటర్నేషనల్ నుంచి రిటైరయ్యారు. వాళ్లు ఎలాగూ ఈ సిరీస్‌లో భాగం కాదు.

అయితే రోహిత్, విరాట్‌ల ఆటకు సంబంధించి సెలక్షన్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుంది.జస్ప్రీత్ బుమ్రా విషయానికొస్తే, అతను మూడు ఫార్మాట్లలో చురుకుగా ఉంటాడు. అయితే గత 3 నెలలుగా నిరంతరంగా టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ వంటి టోర్నమెంట్‌కు ఫిట్‌గా ఉంచడానికి ఈ మొత్తం పర్యటన నుండి అతనికి విశ్రాంతి ఇవ్వడం ఖాయంగా కనిపిస్తుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమ్ ఇండియా చివరి సిరీస్‌గా భారత్-ఇంగ్లండ్ మధ్య 3 వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. బుమ్రా మంచి ఫామ్‌లో ఉండడంతో అతనికి విశ్రాంతి ఇవ్వడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ రోహిత్, విరాట్ ఇటీవలి ప్రదర్శన తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వారు విశ్రాంతి తీసుకోవడంపై ప్రశ్నలు తలెత్తుతాయి.

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తీరికగా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

### ఎందుకు వస్తుంది?
ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

### అస్థిరతే కారణమా?
కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

### ఎలా వ్యాపిస్తుంది?
వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

### ఎలా నిర్ధారిస్తారు?
వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తించవచ్చు. ఇందుకోసం సాధారణ పెథొలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.


### చికిత్స ఏంటి?
నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.

### లక్షణాలు
- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగుసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.



### ఈ నొప్పితో వేరే సమస్యలు
-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.
-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడే డిస్క్ అంటారు.
-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్లవలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.
-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.



# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?
సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:
అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు
-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.

